ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం 29 ఆగస్టు 2026 | Saturday 29 August 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 28 సంచిక: 139 | Vol.No 28 Issue No .139 | Hyderabad | www.visionandhra.in

## ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

- వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ
- సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య
- సిఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళా కానిస్టేబుల్స్











హైదరాబాద్,ఆగస్ట్28 : రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది. మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు మిగతా 2లో..

## చెస్ మాస్టర్ ప్రజ్ఞానందకు సిఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్,ఆగస్ట్28 : అమెరికాలోని సెయింట్ లూయిస్‌లో జరిగిన గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను సొంతం చేసుకుని, చరిత్ర సృష్టించిన భారత చెస్ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానందకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై భారత ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి మిగతా 2లో..

## పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ టవర్స్

- క్యూర్ పరిధిలో అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ టవర్స్ లక్కీడ్రా
- 16 నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా
- రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ప్రక్రియ
- పేదలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత రిజిస్ట్రేషన్.
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






హైదరాబాద్,ఆగస్ట్28 : హైదరాబాద్ మహానగరంలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తూ, వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హతే ప్రామాణికంగా, కులమతాలు , రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ ప్రాంతంలో తొలి విడతగా చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు అత్యంత పారదర్శకంగా లక్కీడ్రా నిర్వహిస్తున్నామని తెలిపారు. మీడియా, అర్హులైన లబ్ధిదారుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహిస్తూ, మొత్తం ప్రక్రియను అన్ని సామాజిక మిగతా 2లో..

## గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

- ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎస్ సంజయ్ జాజు





హైదరాబాద్,ఆగస్ట్28 : తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ ని శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా గవర్నర్‌ను వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.

## బంగారం మైనింగ్ లో హట్టి- సింగరేణి జతకట్టాలి

- భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి
- సింగరేణి అధికారులకు భట్టి విక్రమార్క దిశా నిర్దేశం
- హట్టి, యుటీ బంగారు గనులలో భట్టి విపిస్తృత పర్యటన

హైదరాబాద్,ఆగస్ట్28 : బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న ప్రక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప మిగతా 2లో..



## పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి

- నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానంపై ఆరా తీయాలి
- నేర నియంత్రణలో సాంకేతికతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి
- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం

మిగతా 2లో..





## పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది

- కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ప్రజల్లో బాధ
- రేషన్ కార్డులపై మోడీ ఫోటో ఎందుకు వేయరు
- సిఎస్ సంజయ్ జాజుతో పలు అంశాలపై చర్చించిన ఈటెల



హైదరాబాద్,ఆగస్ట్28 : తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లుగా తయారయ్యిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్‌ను కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అంతకు మించి అన్నట్లుగా అవినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా తయారయ్యింని ఈటల రాజేందర్ విమర్శించారు. మిగతా 2లో..

## తెలంగాణ-జపాన్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం

- మియోషి మేయర్‌తో మంత్రి వివేక్ వెంకటస్వామి భేటీ
- తెలంగాణ-మియోషి మధ్య సహకారంపై విస్తృత చర్చలు
- నైపుణ్యాలు, విద్య, సాంకేతికత, స్మార్ట్ వ్యవసాయంపై భాగస్వామ్యానికి ప్రతిపాదన

హైదరాబాద్,ఆగస్ట్28 : తెలంగాణ-జపాన్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మరో ముందడుగు పడింది. హైదరాబాద్-మియోషి నగరాల మధ్య రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న స్నేహ సంబంధాలను నైపుణ్యాభివృద్ధి, విద్య, సాంకేతికత, స్మార్ట్ వ్యవసాయం, యువత మార్పిడి, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల దిశగా విస్తరించాలని శక్తి మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రతిపాదించారు. జపాన్ పర్యటనలో భాగంగా మియోషి నగర మేయర్ ఫుకుయోకా సతోషిని మంత్రి వివేక్ మిగతా 2లో..



## గనులశాఖలో అవినీతి మేట

- లెక్కకు మిక్కిలిగా జయరాజ్ ఆస్తులు
- రిమాండ్‌కు ఆదేశించిన ఎసిబి కోర్టు
- 14 రోజులు రిమాండ్‌కు వరంగల్ జైలుకు తరలింపు



వరంగల్,ఆగస్ట్28 : ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జయరాజ్‌ను అవినీతి నిరోధక శాఖ అరెస్ట్ చేసింది. కోర్టులో హాజరు పర్చగా ఆదేశాలతో వరంగల్ జైలుకు తరలించారు. మిగతా 2లో..

జయరాజ్

## నేపాల్ నుంచి 21మంది భారత్ చేరిక

- విదేశాంగశాఖ ప్రతినిధి జైశ్వాల్ వెల్లడి



న్యూఢిల్లీ,ఆగస్ట్28 : నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల నుంచి 21 మంది భారతీయులు సురక్షితంగా దేశ రాజధాని ఢిల్లీ చేరుకున్నారని కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. వీరంతా వారి స్వస్థలం తమిళనాడు మిగతా 2లో..

## 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం
- మొక్కలు నాటడమే కాదు.. వాటి మనుగడకూ ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖలనీ సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధిస్తాం
- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు

మంగళగిరి, ఆగస్టు 28 : ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం మిగతా 2లో..




## చంద్రబాబుతో నాగబాబు భేటీ



అమరావతి, ఆగస్టు 28 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కలిశారు. నేడు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న అనంతరం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును సతీసమేతంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబును సత్కరించి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు పనితీరుకు ప్రామాణికం

- విజన్ ప్లాన్ పై ప్రజా ప్రతినిధులు నిరంతరం సమీక్షించాలి
- ప్రజల భాగస్వామ్యం తోనే మెరుగైన ఫలితాలు
- నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లపై ముఖ్యమంత్రి సమీక్ష

అమరావతి, ఆగస్టు 28 : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ప్రజా సమస్యల త్వరిత పరిష్కారం, సుపరిపాలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన స్వర్ణ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో భాగంగా వీడియో మిగతా 2లో..



# నేపాల్ నుంచి 21మంది భారత్ చేరిక

చేరుకున్నారని వివరించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. నేపాల్‌లోని త్రిశూలి హైడ్రో పవర్ ప్రాజెక్టులో పని చేస్తున్న 63 మంది భారతీయులను కూడా రక్షించారని తెలిపారు. అయితే నేపాల్ వరదలకు 320 మంది భారతీయులు, 100 మంది ఎన్నారైలు గల్లంతయ్యారని చెప్పారు. కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లి వీరంతా గల్లంతయ్యారని పేర్కొన్నారు. అయితే చైనా వైపు టిబేట్‌లో 400 మంది భారతీయులు సురక్షితంగా ఉన్నారని అన్నారు. వారందరితో భారత రాయబార కార్యాలయం సంబంధాలు కలిగి ఉందని తెలిపారు. త్వరలో వారందరూ భారత్‌కు తిరిగి వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పారు.

# నియోజకవర్గాల విజన్ ప్లాన్ అమలు పనితీరుకు ప్రామాణికం

కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీలు, ఎమ్మెల్యేలు, యంగ్ ప్రొఫెషనల్స్, నాలెడ్జ్ పార్టనర్స్ తో సీఎం మాట్లాడారు. నియోజక వర్గాల వారీగా విజన్ ప్లాన్ రూపొందించుకుని పని చేయడం దేశంలోనే ప్రథమంగా ఏపీలోనే అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. దీనికి జాతీయ స్థాయిలో మంచి పేరు వచ్చిందని చెప్పారు. ఈ క్రమంలో నియోజకవర్గాల విజన్ ను సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

విసూత్నంగా ఆలోచించాలి... మెరుగైన సేవలు అందించాలి

ప్రస్తుత పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్య, వైద్యం భారంగా మారుతున్నాయని, ఈ ఇబ్బందుల నుంచి వారిని గట్టెక్కించేందుకే సంజీవని, తల్లికి వందనం వంటి వినూత్న పథకాలను తెచ్చామని సీఎం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు పెంచడం వల్ల అదనంగా లక్ష మంది విద్యార్థులు చేరారని, ఇది వారి కుటుంబాలపై విద్యా భారాన్ని తగ్గించిందని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులు, ప్రజా ప్రతినిధులు సాంప్రదాయ ధోరణి వీడి వినూత్నంగా ఆలోచించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విజన్ ప్లాన్‌ను వర్తింపజేస్తూ సమస్యలకు తగిన పరిష్కారాలు చూపాలని కోరారు. పరిపాలనలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, అన్ని స్థాయిల్లో పొలిటికల్ గవర్నెన్స్ సమర్ధవంతంగా అమలు కావాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఏపీఎస్ డీపీఎస్ ఈడీ వీఆర్ అలపర్తి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే బ్రహ్మకుమారీలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్లు కూడా సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. వారి పట్ల సిఎం రేవంత్ వాత్సత్యం ప్రకటించారు.

## గనులశాఖలో అవినీతి మేట

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ నిర్ధారణకు రావడంతో.. ఆయనను అరెస్ట్ చేసి వరంగల్‌కు తరలించారు. అనంతరం జయరాజ్‌ను వరంగల్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసును పరిశీలించిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఏసీబీ అధికారులు జయరాజ్‌ను వరంగల్ జైలుకు తరలించారు. ప్రస్తుతం వరంగల్ జిల్లా గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జయరాజ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో దాడులు చేపట్టినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. జయరాజ్ అవినీతికి పాల్పడుతున్నారంటూ గతంలోనే గనుల శాఖ అధికారులు హెచ్చరించారు కూడా. ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ తీరులో మార్పు రాలేదని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో జయరాజ్ భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీకి సమాచారం అందడంతో దర్యాప్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, వరంగల్‌తో పాటు మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. బోడుప్పల్‌లోని జయరాజ్ నివాసంతో పాటు ఆయన స్నేహితులు, బంధువుల ఇళ్లలోనూ తనిఖీలు చేపట్టారు. సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు, బంగారు ఆభరణాలు, బ్యాంకు డిపాజిట్లు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఏసీబీ లెక్కల ప్రకారం జయరాజ్‌కు సంబంధించిన సుమారు రూ.65 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. బోడుప్పల్‌లో రెండంతస్తుల భవనం, తూప్రాన్, తుంగతుర్తి, సూర్యాపేటలో ఒక్కో ఎ÷-లాట్, కీసరలో రెండు ఇంటి స్థలాలు, 3.21 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. కేపీహెచ్‌బీలో విలువైన మరో ఎ÷-లాట్‌ను కూడా అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అలాగే సుమారు రూ.20 లక్షల విలువైన ఎల్‌ఐసీ బాండ్లు, రూ.20 లక్షలకు పైగా పోస్టాఫీస్ సేవింగ్స్, మూడు బ్యాంకు ఖాతాల్లో రూ.71 లక్షల నగదు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. వీటితో పాటు సుమారు రూ.40 లక్షల విలువైన మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, 629 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక జయరాజ్ తన ఇంటి డ్రైవర్ బ్యాంకు ఖాతా నుంచి తన కుమార్తె ఖాతాలోకి రూ.24 లక్షలు బదిలీ చేయించినట్లు కూడా ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ లావాదేవీలపై కూడా అధికారులు విచారణ చేపట్టారు. సోదాల్లో బయటపడిన ఆస్తులు, నగదు, బంగారం, బ్యాంకు లావాదేవీల ఆధారంగా జయరాజ్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ నిర్ధారణకు రావడంతో.. ఆయనను అరెస్ట్ చేసి వరంగల్‌కు తరలించారు. అనంతరం జయరాజ్‌ను వరంగల్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసును పరిశీలించిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఏసీబీ అధికారులు జయరాజ్‌ను వరంగల్ జైలుకు తరలించారు.ద

## చెస్ మాస్టర్ ప్రజ్ఞానందకు సిఎం రేవంత్ అభినందనలు

చాటిచెప్పిన ప్రజ్ఞానంద విజయం ప్రతి పౌరుడు గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ప్రజ్ఞానంద విజయం క్రీడాకారులకు, యువతీయువకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజ్ఞానంద మరెన్నో అద్భుతమైన విజయాలు సాధించి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. "ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ టవర్స్

మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం నాంపల్లి, కుత్బుల్లాపూర్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కోసం లక్కీడ్రా నిర్వహించారు. నాంపల్లి నియోజకవర్గంలోని రెడ్‌హిల్స్‌లో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్ల కేటాయింపునకు వెట్ గార్డెన్స్‌లో, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి పరిధికి సంబంధించి లక్ష్మీగూడలో నిర్వహించిన లక్కీడ్రా కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని డ్రా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈరోజు నుంచి ఈ నెల 31వ తేదీ వరకు 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్నామని తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున లక్కీడ్రా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని మంత్రి వివరించారు. అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన నిర్వహిస్తారని, ఎంపికైన వారిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ విధానం ద్వారా అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు ఈ నెల 13న కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన చేశారని మంత్రి గుర్తు చేశారు. అనంతరం రికార్డు సమయంలోనే 16 నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి టెండర్లు పిలవడం, మరోవైపు లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీడ్రా నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప విజయమని అన్నారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా

# పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి

హైదరాబాద్,ఆగస్ట్28 : నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికతను నేర నియంత్రణకు సాధనంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలు తగ్గాయని అన్నారు. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని వెల్లడించారు. ఆయా యూనిట్ల వారీగా నెలవారీ సమీక్షలు తప్పనిసరని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అమలు

## పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది

రేవంత్ రెడ్డి పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఐదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ పోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఇచ్చేది కేంద్రమైతే మీ బొమ్మలెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు కావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు

## బంగారం మైనింగ్ లో హట్టి- సింగరేణి జతకట్టాలి

ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం

ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం. ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో

పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇప్పటికే 2 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు.ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో అందిస్తోందని, చివరి విడత బిల్లుల చెల్లింపులు కూడా ప్రారంభమయ్యాయని వివరించారు. రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసి, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. మరో పది రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక కూడా పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వానికి డబ్బు కూడబెట్టుకోవడం కంటే పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా సొంత ఇంటిని అందించడం ముఖ్యమని అన్నారు. ఎకరం రూ.100 కోట్లు, రూ.200 కోట్లు, రూ.300 కోట్లు విలువ చేసే ప్రాంతాల్లోనూ పేద కుటుంబాలు గౌరవంగా జీవించాలి అని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఇల్లు పొందిన అర్హులైన లబ్ధిదారులకు ఒక్క పైసా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని మంత్రి తెలిపారు. రిజిస్ట్రేషన్ అనంతరం పదేళ్ల తర్వాత అవసరాన్ని బట్టి ఇంటిని విక్రయించుకునే సదుపాయం ఉంటుందని చెప్పారు. అంతకుముందే ఏదైనా అత్యవసర అవసరం ఏర్పడితే, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను బ్యాంకులో కుదువ పెట్టుకుని రుణం పొందే అవకాశం కూడా ఉంటుందని వివరించారు. లక్కీడ్రాలో ఇల్లు పొందిన ప్రతి లబ్ధిదారుడికి సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించి అందిస్తామని మంత్రి చెప్పారు. ఒక్కో

చేయాలని సూచించారు. వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని మార్గనిర్దేశర చేశారు. ఇటీవల సీసీటీఎన్‌ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70 నుంచి 80 శాతంగా ఉన్న.. సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీయమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా హాజరయ్యారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఈ

గుప్పిస్తారని పేర్కొన్నారు. మోదీ దేశానికి ప్రధాని కాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. అసలు దేశ ప్రధాని మోదీని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేర్ చేయలేదన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు మంచిది కాదని.. అరిష్టమని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ నాయకులకు కేటాయించుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ విమర్శించారు. మీ తాత జాగీరు కాదు అలా చేయడానికి అంటూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రానికి ఎలాంటి వివక్షత లేదన్నారు. మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటే రూ.100 కోట్లు అధికంగా కేంద్రం ఇచ్చిందన్నారు. మెట్రో ఫేజ్ -1, ఫేజ్ -2 కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్ట పక్కల గ్రామాలను కూడా కలిపారని చెప్పారు. కానీ వాటిని

ఉందన్నారు. హట్టి-సింగరేణి భాగస్వామ్యంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి

సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం" అన్నారు.

ఇంటికి 17 నుంచి 20 గజాల అన్‌డివైడెడ్ షేర్ భూమి కూడా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన స్థలాల్లో అవసరాన్ని బట్టి 10 అంతస్తుల వరకు ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని, లిఫ్ట్‌లతో పాటు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. లక్కీడ్రా పూర్తయిన తర్వాత లబ్ధిదారుల తుది ఎంపిక జరుగుతుందని, అధికారుల పరిశీలన అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారని మంత్రి తెలిపారు. ఆ తర్వాత కేవలం 3--4 రోజుల్లోనే టవర్స్ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించుకునే అవకాశం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు. నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీడ్రాలో తొలుత ఎస్సీ విభాగానికి కేటాయించిన 14 శాతం రిజర్వేషన్ ప్రకారం 67 ఫ్లాట్ల కోసం 288 మంది పేర్లతో కూడిన చీటీలను డ్రమ్ములో వేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, హౌసింగ్ ఎండీ వి.పి. గౌతమ్, కలెక్టర్ ప్రియాంక తదితర అధికారుల సమక్షంలో లబ్ధిదారులతోనే డ్రా తీయించారు. ఎస్సీ విభాగంలో తొలి ఫ్లాట్‌కు మరకాల కృష్ణవేణి ఎంపిక కాగా, అనంతరం టి.అనిత, మంగనూరి అనసూయ, ఎం.కుమారి, శైలజాకుమారి వరుసగా ఫ్లాట్లను లక్కీడ్రా ద్వారా పొందారు. ప్రతి నియోజకవర్గంలో సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎస్సీలకు - 14 శాతం, ఎస్టీలకు - 5 శాతం, బీసీలకు - 16 శాతం, దివ్యాంగులకు - 5 శాతంపారిశుధ్య కార్మికులు, నాలుగో తరగతి ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు - 10 శాతం చొప్పున రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు వివరించారు. ఈ ఫ్లాట్లలో మొత్తం 50 శాతం రిజర్వేషన్లు ఉండగా, మొత్తంగా మహిళలకు 30 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్నారు.

అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7.15శాతం నేరాలు పెరిగాయని డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల కేసుల్లో 46.10శాతం వృద్ధి సాధించిందని అన్నారు. సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగాయని వివరించారు. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయని చెప్పారు. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయని ప్రస్తావించారు. మూడేళ్లలో 46.10 శాతం పెరిగాయని వెల్లడించారు. వ్యవస్థీకృత నేరాలు 25 నుంచి 451కు పెరిగి 1,704 శాతం వృద్ధిని నమోదు చేశాయని అన్నారు. ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి 9.48 శాతం వృద్ధి చెందాయన్నారు. మరోవైపు సైబర్ నేరాలు 25,373 నుంచి 22,000కు తగ్గి 13.29 శాతం, ఆర్థిక నేరాలు 37,690 నుంచి 32,684కు తగ్గి 13.28 శాతం క్షీణించాయని చెప్పారు. తీవ్ర నేరాల్లో 10.33శాతం తగ్గాయని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

పట్టించుకోవట్లేదని విమర్శించారని ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ), రైలు అండర్ బ్రిడ్జ్ (ఆర్‌యూబీ) సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నిర్మాణం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్రం సహకరిస్తుందని.. కానీ రూపాయి ఇవ్వక పోయినా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని కేంద్ర మంత్రి వివరించారని ఎంపీ ఈటల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అంశంపై తెలంగాణ సీఎస్‌ను కలిసి మాట్లాడానని రేవంత్ తెలిపారు. హైదరాబాద్‌లో అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీం పనులు వేగంగా చేయాలని సీఎస్‌ను కోరినట్లు ఎంపీ ఈటల వివరించారు. రైల్వే పెద్ద టెండర్లలో పాల్గొని నగదు తీసుకుంటున్నారని.. కానీ చిన్న చిన్న టెండరల్లో పాల్గొనట్లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీని వల్ల అభివృద్ధి కావడం లేదన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్లకు అమృత్ పథకంలో భాగంగా రూ.22 కోట్లు కేంద్రం ఇస్తుందని అన్నారు. అన్ని రైల్వేస్టేషన్లు ఫేస్ లిఫ్టింగ్ చేయడానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. మేడ్చల్, సికింద్రాబాద్ పరిధిలో గేట్ల వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోందని అన్నారు.

తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు.అనంతరం యుటీ భూ గర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలించారు.భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుండ, యెమ్నూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

# తెలంగాణ-జపాన్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం

వెంకటస్వామి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ-మియోషి మధ్య భవిష్యత్ సహకారంపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణలో ప్రపంచస్థాయి నైపుణ్యాలు కలిగిన యువతను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని మంత్రి వివరించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు , ఐటీఐలు, ఇతర సాంకేతిక-వృత్తి విద్యా సంస్థల ద్వారా అంతర్జాతీయ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. మియోషిలోని సాంకేతిక విద్యా సంస్థలు, తెలంగాణలోని , లు, ఐటీఐల మధ్య అనుసంధానం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. విద్యార్థులు, శిక్షకుల పరస్పర పర్యటనలు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, జపాన్ తయారీ విధానాలు, పని ప్రదేశ ప్రమాణాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణపై ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతిపాదించారు. జపాన్‌లో ఉద్యోగాల కోసం తెలంగాణ యువతకు కేవలం సాంకేతిక శిక్షణ మాత్రమే కాకుండా జపనీస్ భాష, పని చేసే ప్రదేశంలో క్రమశిక్షణ, సామాజిక విలువలు, సంస్కృతిపై అవగాహన కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జపాన్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన తెలంగాణ యువతకు పారదర్శకమైన, క్రమబద్ధమైన ఉద్యోగ మార్గాలను అభివృద్ధి చేయడంలో టావీజావీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జపాన్ పరిశ్రమల మానవ వనరుల అవసరాలను తెలంగాణలోని నైపుణ్యం కలిగిన యువతతో అనుసంధానించేందుకు దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. స్మార్ట్ వ్యవసాయం రంగంలోనూ తెలంగాణ--జపాన్ మధ్య సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని మంత్రి పేర్కొన్నారు.


వ్యవసాయ రంగంలో తెలంగాణ సామర్థ్యాన్ని వివరిస్తూ.. వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. జపాన్‌లో అమలవుతున్న వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ యాంత్రీకరణ, సాంకేతిక ఆధారిత సాగు, ఉత్పాదకత పెంపు, సుస్థిర వ్యవసాయ విధానాలపై పరస్పర అవగాహన, సాంకేతిక సహకారం పెంచుకోవాలని సూచించారు. హైదరాబాద్-మియోషి మధ్య రెండు దశాబ్దాల స్నేహ సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు. డిసెంబరులో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026లో పాల్గొనాలని మియోషి మేయర్ ఫుకుయోకా సతోషిని, నగర ప్రతినిధి బృందాన్ని మంత్రి ఆహ్వానించారు. ఈ పర్యటన సందర్భంగా విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థల మధ్య నిర్దిష్ట భాగస్వామ్యాలను ఖరారు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్-మియోషి మధ్య ఇప్పటికే ఉన్న స్నేహ సంబంధాలను ఆధారంగా చేసుకుని ఇకపై స్పష్టమైన ఫలితాలు సాధించే భాగస్వామ్యాలను రూపొందించడమే లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. నైపుణ్యాలు, సాంకేతికత, వ్యవసాయం, విద్యార్థుల మార్పిడి, అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలపై సహకారాన్ని పెంచుతూ నగరం-రాష్ట్ర స్థాయిలో భారత్-జపాన్ సంబంధాలకు కొత్త నమూనాను రూపొందించాలని పేర్కొన్నారు. సమావేశంలో మియోషి మేయర్ ఫుకుయోకా సతోషి, డిప్యూటీ మేయర్లు సైమి తకేషి, యమజాకి తేరు, పారిశ్రామిక ప్రోత్సాహక విభాగం డైరెక్టర్ కొడమా తకాషి, ప్రాంతీయ సహకార విభాగం డైరెక్టర్ నొంటాని తకుమి, వాణిజ్యం-పరిశ్రమ-పర్యాటక విభాగం డైరెక్టర్ ఫుజికావా అయుమి, తకయామా హిరోకా తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# కాంగ్రెస్‌లో కలుపు మొక్కలు !

## సంపాదకీయం

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటు కొత్తేమీ కాదు.. ఇవే మొదలు కాదు..ఇవే చివరికి కూడా కావు. అధికారం ఉంటే ఒక రకమైన కొట్లాట ఉంటుంది. లేకుంటే మరో రకమైన కొట్లాట ఉంటుంది. ఇవన్నీ కూడా ఆధిపత్యపోరులో భాగమే. ఒకరంటే ఒకరికి పడదు. ఒకరంటే ఒకరికి గిట్టదు. ప్రజల పేరు చెప్పి, పథకాల పేరు చెప్పి దంబాచారాలు ప్రచారం చేయడం తప్ప క్షేత్రస్థాయిలో ఏ ఒక్కరు కూడా సమయం వెచ్చించి ప్రజా సమస్యలపై మాట్లాడరు. తాజా పరిణామాలను పరిశీలిస్తే...రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోవడం లేదన్నది ముమ్మాటికి నిజం. రేవంత్ టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అన్నదే వారు చూసారు తప్ప కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని వచ్చారన్న నిజాన్ని పట్టించుకోరు. అందుకే అడపాదడపా వారు నోరు పారేసుకుంటారు. మేమున్నామని చెప్పుకునే ప్రయత్నం చేస్తుంటారు. మంత్రిగా కొండా సురేఖ పెద్దగా పొడించిందేమీ లేదు. దేవాదాయశాఖలో ఎన్ని గుళ్లుల ఉన్నాయో, ఎంతమంది పూజారులు ఉన్నారో, ఎలాంటి పూజాదిక వ్యవస్థ మనదగ్గర ఉందో ఆమెకు తెలియదు. బ్రోచర్లు విడుదల చేయడం, బోనాలెత్తడం తప్ప ఈ మూడేళ్లలో ఆమె చేసింది శూన్యం. దేవాలయాలు కునారిల్లుతున్నాయి. ధూపదీప నైవేద్యాలు అందడం లేదు. అన్యాక్రాంతం అయిన భూముల్లో ఇంచు భూమి కూడా ఆమె వెనక్కి తీసుకోలేదు. గ్రామాల్లో దేవాలయాల భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి, కొందరు ఏకంగా పట్టాలు చేసుకున్నారు. ఉమ్మడి వరగంల్ జిల్లాలోనే ఇలా వందలాది ఎకరాలు ఉంటాయి. జనగామ జిల్లా బచ్చన్నపేట చెన్నకేశవస్వామి దేవాలయ భూములు కౌలు చేస్తున్నవారే పట్టాలు చేయించుకున్నారు. జీడికల్ భూములు, కొండాపూరం భూములు, ఇలా చెప్పుకుంటూ పోతే ఊరికో చరిత్ర ఉంది. ఆమె ఏనాడూ ఈ భూముల గురించి మాట్లాడడం లేదు. అటవీ శాఖ మంత్రిగా అసలు ఒక్క మొక్కయినా నాటి పెంచారా అన్న అనుమానం కలుగుతుంది. ఎపిలో పవన్ కళ్యాణ్ సామాజిక వనాల పెంపునకు పాల్పడుతుంటే ఇక్కడ కనీసం వరమహోత్సవాలు లేవు. ఉన్నా మొక్కుబడిగా సాగుతున్నాయి. ఇవన్నీ వదిలేసి కూతురుతో సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయించి, తనకేమీ సంబంధం లేదన్నట్లుగా మాట్లాడడం వారికే చెల్లింది. నిజానికి ఆమె దేవాలయాలను పట్టించుకుని, అడవులను పట్టించుకుని ఉంటే జనం ఆమె అంటే అభిమానం చూపేవారు. కానీ కూతరు రాజకీయం ముఖ్యం. రాజకీయాలు తప్ప ప్రజల సేవ ముఖ్యం కాదు. ఇక చిన్నరెడ్డి కూడా అంతే. ప్రణాళికి సంఘం ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. ప్రజావాణిలో వచ్చిన అనేక ముఖ్యమైన సమస్యలు ఏమిటో వాటిని ఎలా పిరష్కరించారో చెప్పలేరు. రాజగోపాల రెడ్డికి మంత్రి పదవి కావాలి. ఆయన జీవిత ధ్యేయం అదే. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌లో డ్రామాలు నడుస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ దశదిశా లేకుండా వ్యవహరించింది. కెసిఆర్‌ను నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదు. అందుకే అధికారం లోకి రావడానికి తొమ్మిదిన్నరేళ్లు పట్టింది. ఇది కూడా కాంగ్రెస్ పార్టీని చూసి ఓటేయలేదు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావుల అవినీతి కార్యక్రమాలతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. ఈ విషయం కాంగ్రెస్‌కు అర్థం కావడం లేదు. నిజానికి కాంగ్రెస్‌లో బలమైన నేతగా ఎదిగిన అవకాశం ఉమ్మడి ఎపిలో ఒక్క రాజశేఖర్ రెడ్డికే సొంతం. ముఖ్యమంత్రిగా దాదాపు మూడేళ్లు పూర్తిచేసుకోబోతున్న రేవంత్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఎదగలేక పోయారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆ పార్టీ సంస్కృతిలో భాగమని ఊరుకోక తప్పదు. ఎందుకంటే కొండాసురేఖ,చిన్నారెడ్డిలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం కాంగ్రెస్ నేతలు చేయరు. నిజంగానే వీరిద్దరిని పీకి అవతల పడేస్తే కాంగ్రెస్‌లో చురుకు పుడుతుంది. కాంగ్రెస్ బలం పెరుగుతుంది. జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పార్టీని వీడితే ఏమయ్యింది. వీరు పోయినా ఏమీ కాదు. రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ కొంత మంది కాంగ్రెస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. అంతర్గత కుమ్ములాటలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఏవగింపు ఏర్పడింది. బిఆర్ఎస్‌ను మించి పాలన సాగిస్తారని అనుకుంటే మంత్రులంతా పర్సంటేజీల ఖాతాలు తెరిచారు. గ్రామస్థాయిలో అవినీతి మరింత పెరిగింది. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. ఇలా ఒకరి తర్వాత ఒకరు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు



ఎక్కుపెట్టడం భరిస్తూ పోతే వీరి జాబితా పెరగడమే తప్ప తగ్గదని గురించాలి. రాజశేఖరరెడ్డి నాయకత్వంలో కిక్కురుమనకుండా పనిచేసిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మాత్రం తలలు ఎగరేస్తున్నారు. ఈ ఇద్దరు నేతు ఏ పార్టీలోకైనా వెళ్లి రాగలరని ఇప్పటికే రుజువయ్యింది. బిఆర్ఎస్ పాలనను నిలదీస్తూ...ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీటుగా ఎదుర్కొనే సత్తా రేవంత్‌రెడ్డికి మాత్రమే ఉందన్న నమ్మకంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్‌ను తొలగించడం రేవంత్‌రెడ్డికి కలిసొచ్చింది. కేసీఆర్ పోకడల పట్ల విముఖంగా ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్‌రెడ్డిని ఎంచుకున్నారే తప్ప కాంగ్రెస్‌పైనో లేదా రాహుల్‌పైనో ప్రేమతో కాదు. కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం ఎవరన్న ప్రశ్న ఉదయించినప్పుడు, తాను ఉన్నానన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించడంతోనే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారు. అధికారం దక్కాక ప్రజలకు మెరుగైన పాలన అందించడంలో మంత్రులదీ పెద్ద పాత్రే ఉంది. అయితే పాత కాంగ్రెస్ సంస్కృతిని మరవకపోవడంతో పార్టీలో క్రమశిక్షణ కట్టుతప్పింది. వీరివల్ల ఎన్నుకున్న ప్రజలకు రాష్ట్ర ప్రజలకు ఉపయోగం లేదన్న ప్రచారం బాగా వ్యాప్తి చెందుతున్న వేళ కొండా సురేఖ లాంటి వారి చర్యలు కాంగ్రెస్‌కు బలహీనతే తప్ప బలం కాదు. వీరిని వదిలించుకుంటే తప్ప మేలు జరగదు. కాంగ్రెస్ దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# హాస్టల్ నుంచి విద్యార్థి అదృశ్యం..

**- ఆందోళనలో తల్లిదండ్రులు**

వికారాబాద్ : తాండూరు పట్టణ సమీపం లోని ఎఉఖీచిూ స్కూల్ ఱ జూనియర్ కాలేజీ హాస్టల్ నుంచి 10వ తరగతి విద్యార్థి అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. ఆ విద్యార్థి ఆచూకీ కోసం హాస్టల్ పీడీ తాండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో హాస్టల్ లో ఉండి పదవ తరగతి విద్యార్థి అక్షిత్ చదువుకుంటున్నాడు. ఉదయం సమయంలో హాస్టల్ నుంచి విద్యార్థి బయటకు వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. విద్యార్థి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా, ఇదే హాస్టల్ ఇటీవల మరో వివాదంతో వార్తల్లో నిలిచింది. సీనియర్ విద్యార్థి, జూనియర్ విద్యార్థిపై దాడి చేసి, చపాతీ చేయలేదనే కారణంతో వాతలు పెట్టిన ఘటన ఇటీవల ఇదే నెలలో కలకలం రేపింది. తాజాగా మరో విద్యార్థి హాస్టల్ నుంచి వెళ్లిపోవడంతో హాస్టల్ నిర్వహణ, విద్యార్థుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు హాస్టల్కు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల భద్రతాపరమైన లోపాలు ఉన్నాయని పీడీ మీడియాతో పేర్కొన్నారు . విద్యార్థుల భద్రత విషయంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వైద్యుల విధుల నిర్లక్ష్యంపై మంత్రి ఆగ్రహం

## విధులకు నిర్లక్ష్యం వహించిన వైద్యురాలికి షోకాజ్ నోటీసులు

విజన్ ఆంధ్ర జహీరాబాద్ టౌన్ ఆగస్టు 28 : ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో డ్యూటీ వైద్యులు గైర్హాజరు కావడం, వైద్యుల కొరతతో పాటు డ్యూటీ డాక్టర్ స్థానంలో ప్రైవేట్ వైద్యుడు విధులు నిర్వహించి చికిత్స అందించిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో చోటుచేసుకున్న ఘటనకు సంబంధించి వివిధ పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయమై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జేన్ తో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తుతో మాట్లాడి జహీరాబాద్ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని మంత్రి ఆదేశించారు.

**విధుల్లో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు అని అధికారులకు ఆదేశాలు జరిచేశారు**

ఆస్పత్రిలో డ్యూటీ వైద్యుడు అందుబాటులో లేకపోవడం, ఆయన స్థానంలో ప్రైవేట్ వైద్యుడు విధులు నిర్వహించడం వంటి అంశాలపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రులకు పేద ప్రజలే ఎంతో నమ్మకంతో వొస్తుంటారు వారికీ సరైన సేవలు అందించాలి అని మంత్రి అధికారులను కోరారు. డ్యూటీ సమయంలో వైద్యులు గైర్హాజరు కావడం, వారి స్థానంలో ప్రైవేట్ వైద్యులను విధుల్లో ఉంచడం వంటి పరిణామాలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి అని స్పష్టం చేసారు. ఇకపై ప్రభుత్వ ఆస్పత్రులలో ఎక్కడ కూడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది అని స్పష్టం చేసారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు చేశారు.








# డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి రాఖీ కట్టిన మహిళా కాంగ్రెస్ నేతలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( విజన్ ఆంధ్ర ) : రక్షాబంధన్ (రాఖీ) పండుగ వేడుకలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాసంలో జరిగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీమతి కూచన రవళి, హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి బంక సరళ, డీసీసీ కమిటీ మహిళా నాయకురాళ్లు, మహిళా కమిటీ సభ్యులు కలిసి డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి రాఖీలు కట్టారు. ఆయనకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. అప్యాయత, అనురాగాలకు ప్రతీక అయిన రాఖీ పండుగ రోజున మహిళా నాయకురాళ్లు తనను కలిసి రాఖీ కట్టడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మహిళా లోకానికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి మహిళా విభాగం అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా కమిటీ సభ్యులు, ముఖ్య నాయకురాళ్లు పాల్గొన్నారు.

# రక్షణ రంగంలో మరో ముందడుగు

**- అమెరికాతో రక్షణ శాఖ జావెలిన్ కొనుగోళ్లు**

న్యూఢిల్లీ,ఆగస్ట్28 : భారత్ – అమెరికా రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. యుఎస్ నుంచి 'జావెలిన్' యాంటీ ట్యాంక్ క్షిపణుల కొనుగోలుకు ఇరు దేశాల అధికారులు ఒప్పందం చేసుకున్నారు. ఈ మేరకు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ ప్రక్రియ ద్వారా లెటర్ ఆఫ్ ఆఫర్ అండ్ యాక్సెప్టెన్స్‌పై భారత అధికారులు సంతకం చేశారు. 'జావెలిన్' డీల్‌తో ఇరుదేశాల మధ్య సరికొత్త అధ్యాయం మొదలైందని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. భారత్‌లో జావెలిన్ క్షిపణుల సంయుక్త ఉత్పత్తికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. క్షిపణులను ప్రయోగించిన తర్వాత మళ్లీ గైడ్ చేయక్కర్లేని 'ఫైర్ అండ్ పర్గెట్' ఆటోమేటిక్ టెక్నాలజీతో జావెలిన్ మిస్సైళ్లు పనిచేస్తాయని వివరించారు. శత్రు దేశాల ట్యాంకులు, బంకర్లకు చెక్ పెట్టేలా భయానక టెక్నాలజీ అందుబాటులోకి వస్తుందని చెప్పుకొచ్చారు. చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో శత్రువుల ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేయడంలో ఈ ఆయుధాలు కీలక పాత్ర పోషిస్తాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు.

# తెలంగాణ నిరుపేదలకు అంతర్జాతీయ ప్రమాణాలతో "ఇందిరమ్మ టవర్స్"

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నిక్కొచ్చుగా నెరవేర్చడానికి ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిందని, తెలంగాణ రాష్ట్రంలోనే నిరుపేదలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కనివిని ఎరుగని రీతిలో పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, తొలి దశ పైలట్ ప్రాజెక్టుగా నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని చెప్పారు. త్వరలో మరో నాలుగు నియోజకవర్గాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, ఇందులో భూమి విలువ సుమారు రూ.50--60 లక్షలు, నిర్మాణ వ్యయం సుమారు రూ.10--15 లక్షలు ఉంటుందని వివరించారు. ఇంతటి విలువైన




ఇంటిని పేద కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబంలోని మహిళ పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇతర ఛార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. గతంలో పేదలకు ఇళ్లు కేటాయించే సమయంలో వారి నివాస ప్రాంతాలకు 30, 40 కిలో మీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల ఉపాధి, పిల్లల చదువులు, స్థానిక సామాజిక సంబంధాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే లేదా సమీప ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ బహిరంగ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపడుతున్నామని చెప్పారు. లక్కీ డ్రాలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు జరిగినట్లు కాదని స్పష్టం చేశారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భౌతికంగా పరిశీలించి, పత్రాలు, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం తుది ఎంపిక, కేటాయింపు జరుగుతుందని తెలిపారు. మొదటి విడత లక్కీ డ్రాలో ఇల్లు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ప్రభుత్వ భూమిని సమీకరించి ఇళ్ల నిర్మాణాన్ని విస్తరించినప్పుడు మిగిలిన అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి విడతల్లో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఒకసారి లక్కీ డ్రాలో పేరు రాకపోయిందని దరఖాస్తు ముగిసిపోయినట్లు కాదని, అర్హులైన వారికి తదుపరి దశల్లో కూడా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఒక సంవత్సరంలోపు ఇళ్లను సిద్ధం చేసి లబ్ధిదారులకు తాళాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇది కేవలం ఇల్లు ఇచ్చే కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, భద్రమైన భవిష్యత్తు, పిల్లలకు మెరుగైన జీవితం, మహిళలకు ఆస్తిపై హక్కును కల్పించే కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమనే నిబద్ధతతో ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఇల్లు లేని పేద కుటుంబాల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు ఎండీ పి.వి. గౌతమ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కేటాయించిన 480 ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఈ ఇళ్ల కోసం మొత్తం 1,881 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తూ లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రాలో పేరు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వెయిటింగ్ లిస్ట్ నిర్వహించి, భవిష్యత్ దశల్లో మరిన్ని ఇళ్లు మంజూరైనప్పుడు వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు హౌసింగ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఎండీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) డాక్టర్ కె.కిరణ్మయి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, సంబంధిత అధికారులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడెక్కిన పాలిటెక్నిక్ విద్యార్థులు

హైదరాబాద్, ఆగస్టు 28, ఱ: తెలంగాణలోని పాలిటెక్నిక్ కాలేజీలను కొత్తగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన శక్తి శాఖ పరిధిలోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97 పై రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు తరగతులను బహిష్కరించి వీధుల్లోకి వస్తున్నారు. ఈ ప్రతిపాదిత విలీనం వల్ల దశాబ్దాలుగా నడుస్తున్న సాంకేతిక విద్యా వ్యవస్థ దెబ్బతింటుందని, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు లభించే ప్రయోజనాలు తుడిచిపెట్టుకుపోతాయని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విలీన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థుల ప్రధాన డిమాండ్ జీవో 97ను తక్షణమే రద్దు చేయడమే. పాలిటెక్నిక్ కోర్సులను స్కిల్ యూనివర్సిటీ కిందకు తీసుకువస్తే, ఈసీఈటీ ద్వారా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా చేరే లేటరల్ ఎంట్రీ' అవకాశాన్ని కోల్పోతామని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కేవలం వృత్తి నైపుణ్య శిక్షణకే పరిమితం చేస్తే తమ ఉన్నత విద్య కలలు కల్లలవుతాయని, పాలిటెక్నిక్ విద్యా మండలి స్వయంప్రతిపత్తితో పాటు ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు కూడా ప్రమాదంలో పడతాయని నిరసనకారులు వాపోతున్నారు. ఈ విద్యార్థుల ఆందోళనలకు ప్రతిపక్షాలైన బిఆర్ఎస్, బిజెపిలు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచాయి. బీఆర్ఎస్వీ , విద్యార్థి పరిషత్ నాయకులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తూ పోరాటాన్ని హోరాహోరీగా మార్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో బంతిలా ఆడుకుంటోందని, కార్పొరేట్ రంగానికి లబ్ధి చేకూర్చేందుకే పాలిటెక్నిక్ వ్యవస్థను ఉనికి లేకుండా చేస్తున్నారని బిఆర్ఎస్, బిజెపి అగ్రనేతలు మండిపడుతున్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు నిరసనగా పలు చోట్ల మంత్రుల కాన్వాయ్‌లను కూడా అడ్డుకుంటూ విపక్షాలు నిరసన సెగ పెంచుతున్నాయి. మరోవైపు ఈ వివాదంపై ప్రభుత్వం స్పందిస్తూ విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెంచడానికే ఈ సమగ్ర మార్పులు చేస్తున్నామని, పాలిటెక్నిక్ విద్యార్థులకు బి.టెక్ లో చేరే లేటరల్ ఎంట్రీ విధానం యథాతథంగా కొనసాగుతుందని కార్మిక , శిక్షణ శాఖ మంత్రి హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వ ప్రకటనలను నమ్మని విద్యార్థులు, ప్రతిపక్షాలు జీవో 97 ను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆపేది లేదని స్పష్టం చేస్తున్నారు. వారి కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఉద్యమాలు ప్రారంభిస్తున్నాయి.

# వికలాంగులకు రూ.6 వేల పింఛన్ హామీని వెంటనే అమలు చేయాలి

-సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

-జిల్లా ఇంచార్జ్ వి.ఎస్. రాజు మాదిగ



సంగారెడ్డి బ్యూరో,ఆగస్టు: 28(విజన్ ఆంధ్ర ) : వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.హెచ్.పి.ఎస్) 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, వి.హెచ్.పి.ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా ఇంచార్జ్ వి.ఎస్. రాజు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు బుచ్చంద్ర మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వి.ఎస్. రాజు మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికలాంగులకు ఇచ్చిన రూ.6 వేల పింఛన్ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని, ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని కోరారు. వి.హెచ్.పి.ఎస్ గత 19 సంవత్సరాలుగా వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. వికలాంగులకు విద్య, ఉపాధి, సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి సంఘం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం భవిష్యత్తులో కూడా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ సభ్యులు డేవిడ్, ముజీబ్, ఆసిఫ్, వీరయ్య, రవికుమార్, ఏసన్న, నవీన్ కుమార్, బంగారు కృష్ణ, మోహన్ మరియు ఎం ఆర్ పి ఎస్ అనుబంధం సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీవైపు మూడ్ ఆఫ్ ది నేషన్...



హైదరాబాద్, ఆగస్టు 28, : వాస్తవానికి ఇప్పట్లో కేంద్రస్థాయిలో ఎన్నికలు జరిగే అవకాశం లేదు. ఎందుకంటే సంకీర్ణ ప్రభుత్వం అయినప్పటికీ.. భాగస్వామ్య పార్టీలతో ఎటువంటి లుకలుకలు లేకుండా చూసుకుంటున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. టిడిపి తో.. అటు నితీష్ కుమార్ పార్టీతో.. ఏకకాలంలో ఉభయ కుశలోపరి అనే పాత్రను నరేంద్ర మోడీ పోషిస్తున్నారు.ఇటీవల కాలంలో నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ పురుడు పోసుకుంది. ఏకంగా జంతర్ మంతర్ వద్ద ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇవి కాస్త సంచలనంగా మారాయి. ఒకరకంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది. అంతేకాదు జెన్ జెడ్ ను సంతృప్తి పరచడానికి నరేంద్ర మోడీ ఏకంగా ఇన్ స్టా గ్రామ్ లో వీడియోలు చేయాల్సి వస్తోంది. ఈ పరిణామాలు కేంద్రంలో బిజెపి స్థాయిని తగ్గిస్తున్నాయా.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందా. కాక్రోచ్ జనతా పార్టీ సంచలనం సృష్టిస్తుందా.. ఇలా అనేక అంశాల ఆధారంగా మూడ్ ఆఫ్ దినేషన్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఆసక్తికరమైన ఫలితాలు వెల్లడయ్యాయి.ఇప్పటికిప్పుడు దేశవ్యాప్తంగా ఎన్నికల జరిగితే బిజెపి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ఎన్డీఏ కూటమి ఏకంగా 326 సీట్లతో అధికారంలోకి వస్తుందని తెలుస్తోంది. మరోవైపు ఇండియా కూటమికి 185 సీట్లు లభిస్తాయని సమాచారం. ధరల స్థాయి పెరగడం.. నిరుద్యోగం.. ఇంకా అనేక సమస్యలు దేశంలో ఉన్నాయి. అయినప్పటికీ జెన్ జెడ్.. మిగతా వర్గాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయి. ఆయన ఆధ్వర్యంలోనే దేశం బలోపేతం అవుతుందని భావిస్తున్నాయి.ఈ సర్వేలో అనేక ప్రశ్నలను సంధించారు. ప్రధానంగా పరీక్షల నిర్వహణకు సంబంధించి 67 శాతం మంది అసంతృప్తిని వ్యక్తం చేశారు. వ్యవస్థ మీద నమ్మకం లేదని కుండబద్దలు కొట్టారు. మిగతా 14 శాతం మంది పరీక్షలు నిష్పక్షపాతంగా జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని 17 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఎన్నికలలో రిగ్గింగ్.. అవినీతిని అరికట్టే విషయంలో కేంద్రం విఫలమవుతుందని మెజారిటీ యువత అభిప్రాయపడ్డారు. గతంలో ఈ సంఖ్య కొంత మాత్రమే ఉండగా.. ఇప్పుడు చాలామంది యువత జవాబుదారితనాన్ని కోరుకుంటుండడం విశేషం. మరోవైపు ఇటీవల నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం మీద ఆందోళనలు నిర్వహించిన కాక్రోచ్ జనతా పార్టీకి ఓటు వేస్తారని ప్రశ్నిస్తే.. చాలామంది వేయబోమని చెప్పారు. అది కేవలం ప్రశ్నించే గొంతు లాగా మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు.



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు పలువురు మహిళలు ఆయన నివాసానికి వచ్చి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆయన రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**-మల్కాజిగిరి, ఆగస్ట్ 28, (విజన్ ఆంధ్ర)**

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలి

**- జలసిరి కింద ఫార్మ్ పాండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి**

**- నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి**

**- గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




గద్వాల ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, వనమహోత్సవం,వీబీ –జి రామ్ జీ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్, విలేజ్ గ్రామ పంచాయతీ ప్లాన్ తదితర అంశాలపై వివిధ అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు మార్క్‌అవుట్ పూర్తి చేసి,నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని సూచించారు. బిల్లుల చెల్లింపులో జాప్యం చేస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.జలసిరి కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో పంట కుంటలు, ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ శానిటరీ పిట్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓలకు ఆదేశించారు.పాఠశాలల్లో మరుగుదొడ్లు,వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ, పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.వనమహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. విలేజ్ గ్రామ పంచాయతీ ప్లాన్ పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండి,గ్రామాల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.వీబీ –జి రామ్ జీ కింద చేపడుతున్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పనులకు సంబంధించిన కూలీల హాజరు,లేబర్ రిపోర్టులు తదితర వివరాలను సక్రమంగా నమోదు చేయాలని,పనులు వేగంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ,క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డీఆర్డీవో ముషాయిదా బేగం,ఎంపీడీఓలు, ఎంపీఓలు,ఏపీఓలు,ఈసీలు, టీఏలు,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఆఫీసుకు చేరిన సురేఖ వివాదం

న్యూఢిల్లీ, ఆగస్టు 28,: గాంధీభవన్ నుంచి బెంగళూరు వరకు.. తెలంగాణ కాంగ్రెస్‌లో సురేఖ ఎపిసోడ్ కాక రేపుతోంది. మంత్రి కొండా సురేఖపై క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. తుది నిర్ణయం ఏఐసీసీదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఖర్గేతో భేటీ కావడం హాట్‌టాపిక్‌గా మారింది. తెలంగాణ టు ఢిల్లీ.. వయా బెంగళూరు.. తెలంగాణ కాంగ్రెస్‌లో అసలేం జరుగుతుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.కొండా సురేఖ కుటుంబం చేసిన వ్యాఖ్యలతో వివాదం మొదలైంది. సీఎం రేవంత్‌రెడ్డిపై వచ్చిన వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. సురేఖ వాటిని ఖండించలేదన్న అభిప్రాయం వ్యక్తమైంది. దీంతో క్రమశిక్షణా కమిటీ రంగంలోకి దిగింది. సురేఖతో పాటు మరో సీనియర్ నేత జి.చిన్నారెడ్డిపై కూడా చర్యలకు సిఫారసు చేసిందని సమాచారం వస్తోంది. ఇక తుది నిర్ణయం అధిష్ఠానం చేతుల్లోకి వెళ్లిందిఇక్కడే అసలు రాజకీయ చర్చ మొదలైంది. ఇది కేవలం వ్యక్తుల మధ్య వివాదమా లేక తెలంగాణ కాంగ్రెస్‌లో పవర్ బ్యాలెన్స్ మారుతోందా అనే వాదన వచ్చింది. ఉమ్మడి వరంగల్‌లోని పాత విభేదాలు కూడా ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. కొండా సురేఖ, కొండా మురళీకి.. అక్కడి కాంగ్రెస్ నేతలతో విభేదాలు కొత్త కాదు. గతంలోనూ కొండా మురళీ పార్టీ అంతర్గత అంశాలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఆ పాత విభేదాలకు కొత్త వివాదం తోడైందన్న చర్చ జరుగుతోంది.కొండా సురేఖ గతంలోనూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 2024లో కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సమంత, నాగచైతన్య అంశాన్ని ప్రస్తావించారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. తర్వాత సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పారు. అయితే ఆ వివాదం రాజకీయ ప్రత్యర్థులపై విమర్శల వరకే పరిమితమైంది. ఇప్పుడు పరిస్థితి వేరు. ఈసారి వ్యవహారం నేరుగా పార్టీ, ప్రభుత్వం, సీఎం, పీసీసీ నాయకత్వం వరకు వెళ్లింది.కాంగ్రెస్‌లో విమర్శలు కొత్త కాదు. సీఎం, పీసీసీ చీఫ్‌లపై గతంలోనూ సొంత పార్టీ నేతలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. భిన్నాభిప్రాయాలు కూడా కాంగ్రెస్‌లో ఎప్పటి నుంచో ఉన్నాయి. అయితే ప్రతి వ్యాఖ్యకు చర్య ఉండదు. సందర్భం ఏంటి? పార్టీకి నష్టం ఎంత? వ్యాఖ్యలు ఎవరిపై? పార్టీ లైన్ దాటారా? అన్నదే కీలకం. సురేఖ విషయంలో గీత ఎక్కడ గీస్తారనే ఆసక్తికరంగా



మారింది.తెలంగాణలో 2014 నుంచి 2023 వరకు కాంగ్రెస్ అధికారంలో లేదు. 2023లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది. కాబట్టి వివాదాస్పద వ్యాఖ్యలతో కాంగ్రెస్ మంత్రిని కేబినెట్ నుంచి తప్పించిన స్పష్టమైన పాత ఉదాహరణ తెలంగాణలో కనిపించదు.అందుకే సురేఖపై నిర్ణయం కీలకం.. చర్య తీసుకుంటే.. క్రమశిక్షణ విషయంలో పార్టీ కఠినంగా ఉందన్న సంకేతం వెళ్తుంది. చర్య తీసుకోకపోతే.. సిఫారసులపై వెనక్కి తగ్గారన్న విమర్శ రావచ్చు.సురేఖ వ్యవహారంలో బీసీ రాజకీయాలు కూడా తెరపైకి వచ్చాయి. తనపై చర్యల చర్చ సమయంలో బీసీ ప్రాతినిధ్యం అంశం ప్రాధాన్యం పొందింది. అయితే రెండు అంశాలను వేరు చేయాల్సిందే. బీసీ ప్రాతినిధ్యం ఒక రాజకీయ అంశం. పార్టీ క్రమశిక్షణ మరో అంశం. బీసీ కార్డు రాజకీయంగా బలం ఇవ్వొచ్చు. కానీ క్రమశిక్షణపై పార్టీ నిర్ణయం మాత్రం దాని ఆధారంగా మాత్రమే ఉండకపోవచ్చు. అదే సమయంలో సామాజిక సమీకరణాలను విస్మరించడం కూడా కాంగ్రెస్‌కు అంత సులభం కాదు.భట్టి విక్రమార్క.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో భేటీ కావడంతో చర్చ మరింత పెరిగింది. సురేఖ వ్యవహారంతో పాటు తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితులపై భట్టి వివరించారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఉమ్మడి వరంగల్ పరిస్థితులు.. ఎమ్మెల్యేలు, విప్‌ల అసంతృప్తి.. పార్టీ, ప్రభుత్వంపై ప్రభావం.. వంటి అంశాలు చర్చకు వచ్చాయంటున్నారు. అయితే భట్టి ఖర్గేతో ఏం మాట్లాడారన్నది అధికారికంగా వెల్లడికాలేదు. అందుకే ఇవన్నీ ప్రస్తుతం పార్టీ వర్గాల సమాచారం, రాజకీయ అంచనాలుగానే చూడాలి.ఇదే ఇప్పుడు పెద్ద ప్రశ్న. సురేఖపై చర్య అనేది ఒక్క మంత్రి వ్యవహారంగా కనిపించినా.. దాని ప్రభావం చాలా దూరం వెళ్లొచ్చు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వం. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వైఖరి. మంత్రుల మధ్య సమన్వయం. వరంగల్ రాజకీయాలు. బీసీ సమీకరణాలు అన్నీ ఇందులో కలుస్తున్నాయి. అందుకే ఈ నిర్ణయం సురేఖ భవిష్యత్తుతో పాటు తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ దిశను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది.సురేఖపై కఠిన చర్య తీసుకుంటే పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని కాంగ్రెస్ చెప్పొచ్చు. కానీ వరంగల్‌లో అసంతృప్తి పెరగొచ్చు. బీసీ రాజకీయాలపైనా చర్చ పెరగొచ్చు. చర్య తీసుకోకపోతే పార్టీ క్రమశిక్షణా కమిటీ సిఫారసును ఎందుకు పక్కన పెట్టారన్న ప్రశ్న వస్తుంది. ఇతర నేతలకు కూడా తప్పుడు సంకేతం వెళుందన్న విమర్శలు రావొచ్చుఇప్పుడు పంచాయితీ గాంధీభవన్ దాటి అధిష్ఠానం వరకు వెళ్లింది. ఖర్గే స్థాయిలో చర్చకు వచ్చింది. కేసీ వేణుగోపాల్ తిరిగి వచ్చిన తర్వాత తుది నిర్ణయం ఉండొచ్చన్న ప్రచారం కూడా ఉంది. మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? పార్టీ పరంగా మాత్రమే చర్య తీసుకుంటారా? లేక చివరకు సర్దుబాటు చేస్తారా అనే ఉత్కంఠకు తెరపడనుంది.ఈ క్రమంలోనే.. ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కొండా సురేఖ ఫొటో లేకపోవడం ఇప్పుడు మరో సంచలనంగా మారింది. మొత్తంగా ఇది కొండా సురేఖ వర్సెస్ కాంగ్రెస్ అన్నంత సింపుల్ వ్యవహారం కాదు. పార్టీ క్రమశిక్షణ. ప్రభుత్వ ప్రతిష్ఠ. వరంగల్ రాజకీయాలు. బీసీ సమీకరణాలు. నాయకత్వ బలం అన్నీ ఇందులో ఉన్నాయి. సురేఖ ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్ గాంధీభవన్‌లో పడుతుందా? బెంగళూరులో ఖర్గే నిర్ణయంతో పడుతుందా? లేక ఢిల్లీ నుంచి వచ్చే ఆదేశాల తర్వాతే పంచాయితీ ముగుస్తుందా అన్నది వేచి చూడాలి.

## కమలం పార్టీకి

# పొలిటికల్ స్పేస్



హైదరాబాద్, ఆగస్టు 28, : తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం విచిత్రమైన వాతావరణం నెలకొంది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌కు అధికారమిచ్చారు. అయితే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఎదుర్కొంటున్న సవాళ్లు, అంతర్గత విభేదాలు, పరిపాలనాపరమైన ఇబ్బందులతో ప్రజల్లో కొంత అసంతృప్తి మొదలవుతోంది. ఇటు బిఆర్ఎస్ ప్రాభవం కోల్పోతుండటం, అటు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుండటంతో.. కమలం పార్టీకి స్పష్టమైన పొలిటికల్ స్పేస్ లభించింది. కానీ, ఈ సువర్ణ అవకాశాన్ని ఓటు బ్యాంకుగా మార్చుకోవడంలో తెలంగాణ బీజేపీ తీవ్రంగా తడబడుతోంది .మీరు కేసీఆర్ పదేళ్ల పాలన చూశారు, కాంగ్రెస్ మార్పు పాలననూ చూస్తున్నారు.. ఒక్కసారి కమలానికి అవకాశం ఇవ్వండి అనే బలమైన నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు గెలుచుకుని సత్తా చాటినప్పటికీ, ఆ ఉత్సాహాన్ని రాష్ట్ర స్థాయి అధికారం దిశగా మళ్లించే సమిష్టి వ్యూహం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. కేవలం ఢిల్లీ పెద్దల ఇమేజ్, మోదీ చరిష్మాపైనే ఆధారపడటం తప్ప.. స్థానిక నాయకత్వం ప్రజల్లో బలమైన విశ్వాసాన్ని నింపలేకపోతోంది. కేవలం ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఎత్తిచూపడం మాత్రమే సరిపోదు. తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే ప్రణాళికను దాన్ని నడిపించే ఒక ఫేస్ ను చూపిస్తేనే ప్రజలు జాతీయ పార్టీలకు ప్రాంతీయ స్థాయిలో ఓటేస్తారని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ బీజేపీకి ఉన్న ప్రధాన లోపం.. స్పష్టమైన సీఎం ఫేస్ లేదా తిరుగులేని ఒకరిద్దరు బలమైన నాయకులు లేకపోవడం . గతంలో బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అగ్రెసివ్ హిందూత్వ, నిరసనలతో కేడర్‌లో పీక్ లెవెల్ జోష్ ఉండేది. ఆ తర్వాత జి. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్ వంటి అగ్రనేతలు ఉన్నప్పటికీ.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా గ్రూపు రాజకీయాలు సాగుతున్నాయనే భావన ప్రజల్లోకి వెళ్తోంది. నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల అధికార కాంగ్రెస్‌పై లేదా ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై ఒక్కటిగా దాడి చేయలేకపోతున్నారు.పశ్చిమ బెంగాల్‌లోని దీదీ కోటను బద్దలు కొట్టడానికి బీజేపీ ఎలాగైతే అగ్రెసివ్ కేడర్ పాలిటిక్స్ చేసిందో, తెలంగాణలోనూ అలాంటి బెంగాల్ తరహా పోరాట వ్యూహం అవసరమనేది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. అక్కడ కమలం పార్టీ ప్రతీ పంచాయతీ, ప్రతీ వార్డు స్థాయి వరకు వెళ్లి కేడర్‌ను నిర్మించి, అధికార పార్టీ దాష్టీకాలను ధైర్యంగా ఎదుర్కొంది. కానీ తెలంగాణలో ప్రెస్ మీట్లు, కరపత్రాల పంపిణీ, ఢిల్లీ పర్యటనలకే పరిమితమవుతున్నారు తప్ప.. ప్రజల తరఫున సుదీర్ఘకాలం పాటు రోడ్డెక్కి పోరాడే పాదయాత్రలు, ధర్నాలు కరువయ్యాయి. బీజేపీ పై సామాన్య ప్రజల్లో ఉన్న మరో అనుమానం.. బీఆర్ఎస్ – బీజేపీ ఒకటేనా? అనే పాత ప్రచారం. ఈ నెగెటివ్ ఇంప్రెషన్‌ను పూర్తిస్థాయిలో తుడిచిపెట్టేలా బీజేపీ గ్రౌండ్ లెవెల్‌లో నమ్మకాన్ని కలిగించలేకపోయింది.తెలంగాణలో బీజేపీకి అధికారం దక్కాలంటే తక్షణమే కొన్ని విప్లవాత్మక మార్పులు అవసరం. పార్టీలోని గ్రూపు తత్వాలకు స్వస్తి చెప్పి, ఒక సమర్థవంతమైన, మాస్ ఇమేజ్ ఉన్న నాయకుడిని ముందు పెట్టి నడిపించాలి. ప్రజల నిత్య జీవిత సమస్యలైన రుణమాఫీ, ఉపాధి, రైతు భరోసా, మౌలిక వసతులపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిరంతరం ప్రజల్లో ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలి. ఈ అవకాశాన్ని వదులుకుంటే మళ్లీ కోలుకోవడం తెలంగాణ బీజేపీకి సాధ్యం కాకపోవచ్చు.

# బొగ్గు నుంచి 'క్రిటికల్ మినరల్స్' దిశగా...

మంచిర్యాల, ఆగస్టు 28, : బొగ్గే బంగారం అన్నది సింగరేణి నినాదం... విధానం. ఇప్పుడు బొగ్గును బంగారంగా చూడటం కాదు.. నిజమైన బంగార గనుల తవ్వకాన్ని చేపట్టబోతోంది. తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ తమ అధీనంలో ఉన్న దేవదుర్గ గోల్డ్ కాపర్ బ్లాక్‌లో బంగారు తవ్వకాలు చేపట్టనుంది. ఇకపై బొగ్గుకే పరిమితం కాకుండా బంగారం, రాగి వంటి కీలక ఖనిజాల అన్వేషణనూ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణ డిప్యూటీ, మైనింగ్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఇవాళ దేవదుర్గ గోల్డ్ బ్లాక్‌ను సందర్శించనున్నారు. సింగేణి ప్రాజెక్టు పురోగతిపై బుధవారం సమీక్ష నిర్వహించిన భట్టి గోల్డ్ మైనింగ్ పై ఫోకస్ పెట్టారు. అందుకే ఆయన దేవదుర్గ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి అక్కడ పరిస్థితులను పరిశీలించబోతున్నారు. దేవదుర్గ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, ఇతర సహకారాల కోసం కర్ణాటక ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని భట్టి అధికారులకు సూచించారు.సింగరేణికి బొగ్గు గనుల నిర్వహణలో దశాబ్దాల అనుభవం ఉంది. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్థ తన కార్యకలాపాలను విస్తరించడంపై ఇప్పుడు దృష్టి పెట్టింది. ప్రస్తుతం కర్ణాటకలో తమ అధీనంలో దేవదుర్గ బ్లాక్‌లో రాగి బంగారు అన్వేషణ మాత్రమే కాకుండా.. గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి కీలక ఖనిజాల అన్వేషణలోనూ అవకాశాలను వెతకాలని సింగరేణి నిర్ణయించింది. రాబోయే రోజుల్లో విద్యుత్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, రిన్యూవబుల్ ఎనర్జీ రంగాల్లో క్రిటికల్ మినరల్స్‌కు ప్రాధాన్యం ఉండబోతోంది. ఇప్పటి వరకూ బొగ్గుగే పరిమితం అయిన సింగరేణి కొత్తరంగాలకు విస్తరించగలిగితే.. సంస్థకు కొత్త ఆదాయ మార్గాలు కూడా ఓపెన్ అవుతాయి. కర్ణాటకలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి నిక్షేపాల అన్వేషణకు సింగరేణి ఇప్పటికే అడుగు పెట్టింది. 2025లో కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో ాలఅఅఒ ఈ బ్లాక్‌కు ఒ-1 బిడ్డర్‌గా నిలిచింది. ఈ ప్రాజెక్టును సింగరేణి ఎక్స్‌ప్లోరేషన్ విభాగం పర్యవేక్షణలో ముందుకు తీసుకెళ్లనుంది. ఈ గనిలో తవ్వకాలు ఎంత వరకూ లాభదాయకం, అక్కడ నిక్షేపాల పరిమాణం, నాణ్యత, జియోగ్రాఫికల్ పరిస్థితులు వంటి అంశాలపై ముందుగా అధ్యయనం చేస్తారు. ఒకప్పుడు 'బ్లాక్ గోల్డ్'గా పిలిచే బొగ్గుతో గుర్తింపు పొందిన సింగరేణి... ఇప్పుడు నిజమైన 'గోల్డ్'నే వెలికితీయబోతోంది. ఇది కనుక సక్సెస్ అయితే తెలంగాణ పాలిట ఇదొక గోల్డ్‌మైనే..! దేవదుర్గలో భట్టి విక్రమార్క పర్యటనతో ఈ ప్రాజెక్టుపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అసలు అక్కడ ఎంత బంగారం ఉంది? ఎంత రాగి ఉంది? అన్వేషణ తర్వాత వాణిజ్యపరంగా తవ్వకాలు సాధ్యమవుతాయా? ? ఈ ప్రశ్నలకు రాబోయే అధ్యయనాలే సమాధానం చెప్పనున్నాయి

# జాతీయ జెండాకే అవమానం

**- కరీంనగర్ అర్బన్ ఎంఆర్ఓ కార్యాలయం ముందు చెత్తలో త్రివర్ణ పతాకాలు**





కరీంనగర్, ఆగస్టు 28 విజన్ ఆంధ్ర : కరీంనగర్ అర్బన్ రెవెన్యూ (ఎంఆర్ఓ) కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద జాతీయ జెండాలకు తీవ్ర అవమానం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉపయోగించిన త్రివర్ణ పతాకాలు చెత్తకుప్పలో పడి ఉండటం తీవ్ర కలకలం రేపుతోంది శుక్రవారం ఉదయం కార్యాలయానికి వచ్చిన పౌరులు గమనించిన ప్రకారం కార్యాలయ గేటు ముందే కొబ్బరి పీచు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర చెత్తతో కలిపి 10కి పైగా చిన్న జాతీయ జెండాలను పడేశారు. అందులో కొన్ని జెండాలు పాక్షికంగా కాలిన స్థితిలో ఉండటం, కొన్ని చెత్తలో కలిసిపోయి ఉండటం చూసి ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ జెండా అంటే దేశ గౌరవానికి ప్రతీక అని, ఇలా చెత్తలో పడేయడం సరికాదని మండిపడుతున్నారు. ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా-2002 ప్రకారం జాతీయ జెండాను ఎంతో గౌరవప్రదంగా చూడాలి. దెబ్బతిన్న, చిరిగిన, వినియోగానికి పనికిరాని జెండాలను కూడా చెత్తలో పడేయకూడదు. వాటిని గౌరవానికి భంగం కలగకుండా, ఏకాంతంగా, ప్రత్యేక పద్ధతిలో నిర్వీర్యం చేయాలి. కాల్చినా సరే గౌరవప్రదంగా కాల్చాలి. ఇలా బహిరంగంగా చెత్తలో పడేయడం, పాక్షికంగా కాల్చడం ఫ్లాగ్ కోడ్ కు, జాతీయ గౌరవానికి భంగం కలిగించే చర్య అని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ కార్యాలయం ముందే, అందరూ చూస్తుండగానే ఇలా జరగడం బాధాకరమని, దీనిపై జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. వెంటనే చెత్తను తొలగించి జెండాలను గౌరవప్రదంగా భద్రపరచాలని, ఘటనపై విచారణ జరిపి బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


# ఆడబిడ్డల కోసం.. ఎమ్మెల్యే లక్షన్నర వితరణ...!!

**- దామరచర్ల గురుకులంలో మౌలిక వసతుల కోసం 1.50 లక్షల సొంత డబ్బు విరాళం**



మిర్యాలగూడ, ఆగస్టు 28,( విజన్ ఆంధ్ర ): సామాజిక సేవ.. వినూత్న కార్యక్రమాలకు కేరాఫ్ గా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) ' రక్షా 'బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆడబిడ్డలకు 'అన్న'గా.. 'అండ'గా బాలికల గురుకులంలో మౌలిక వసతుల కల్పన కోసం లక్షన్నర వితరణ ప్రకటించి మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకులంలో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ సందడి చేశారు. ఈ సందర్భంగా గురుకుల విద్యార్థినులు, బోధన సిబ్బంది ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని, ఆప్యాయతను చాటారు. రాఖీలు కట్టిన విద్యార్థులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. విద్యార్థినుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాఖీ కట్టిన విద్యార్థినులకు కానుకగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి తో పాటు, గురుకుల పాఠశాలలో మెరుగైన వసతుల ఏర్పాటు కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు. రక్షాబంధన్ స్ఫూర్తి తో ప్రేమ బాధ్యత, పరస్పర గౌరవం వంటి విలువలను పెంచుతూ అందరూ కలిసిమెలిసి విద్యాభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. రక్షాబంధన్ పర్వదినాన్ని విద్యార్థినులతో కలిసి జరుపుకోవాలని ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్, జిల్లా విద్యాశాఖ గణాంక అధికారి బాలాజీ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్ర నాగు నాయక్, మాజీ సర్పంచులు బంటు కిరణ్, చల్ల అంజిరెడ్డి, గాలం వెంకన్న యాదవ్, కోటిరెడ్డి, కందుల శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. సంధ్య కిరణ్మయి



గద్వాల ఆగస్టు 28 విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. సంధ్య కిరణ్మయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పిఎచ్ సి. లోని వివిధ విభాగాలను పరిశీలించి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, వివిధ రిజిస్టర్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగ పరిశీలించారు. అలాగే ఎన్సీడి. కార్యక్రమం అమలు, ఎన్సీడి మందుల లభ్యత, టీకాకరణ కార్యక్రమం, కోల్డ్‌చైన్ నిర్వహణ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. పిఎచ్ సి.లో ప్రసవాల వివరాలను పరిశీలించి, సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ వైద్య సంస్థల్లో ప్రసవాల సంఖ్యను పెంచేల చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగ పిఎచ్ సి. పరిసరాలను ప్రతిరోజూ పరిశుభ్రంగ ఉంచాలని, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత నిర్వహణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓపి. విధులకు ఎవరికి ఎర్పాటు చేయకుండ వైద్యాదికారి ఐచ్చిక సెలవు తీసుకోవడం పట్ల అగ్రహ వ్యక్తం చేశారు. తదనుగుణంగ రెండు రోజుల్లో వివరణ ఇవ్వావలసింధిగ ఆ దేశించడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగ నాణ్యమైన వైద్య సేవలను నిరంతరం అందిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

# చివరి ప్రయాణానికీ దిక్కులేని వేళ.. పోలీసే పెద్దదిక్కయ్యారు..!

**- వంతెన కింద అనారోగ్యంతో మహిళ మృతి..**

**- అంత్యక్రియలకు సైతం డబ్బుల్లేని భర్త**




పేట్ బషీరాబాద్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): నిరుపేద కుటుంబాన్ని విధి వెంటాడింది. అనారోగ్యంతో భార్య మృతి చెందడంతో ఓ భర్త దిక్కుతోచని స్థితిలో నిలిచిపోయాడు. కనీసం భార్యకు అంతిమ సంస్కారాలు నిర్వహించే ఆర్థిక స్థోమత కూడా లేకపోవడంతో అతడి పరిస్థితి చూసిన పేట్‌బషీరాబాద్ పోలీసులు చలించిపోయారు. విషయం తెలుసుకున్న ఇన్‌స్పెక్టర్ విజయవర్ధన్ మానవీయంగా స్పందించి తన సొంత ఖర్చులతో మృతురాలి అంత్యక్రియలు నిర్వహించారు. నిజామాబాద్‌కు చెందిన చిన్న (30) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంపల్లి ప్రాంతంలోని నిర్మాణంలో ఉన్న వంతెన కింద భార్య అనితతో కలిసి కొంతకాలంగా నివసిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో అక్కడే తలదాచుకుంటూ వచ్చిన ఈ కుటుంబాన్ని అనారోగ్యం మరింత కుంగదీసింది. కొంతకాలంగా అనిత అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఆమెకు పసిరికలు రావడంతో ఆరోగ్య పరిస్థితి క్షీణించినప్పటికీ.. ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించే ఆర్థిక స్తోమత వారికి లేకపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం అనిత వంతెన కిందనే మృతి చెందింది. భార్య మృతితో కన్నీరుమున్నీరైన చిన్న.. అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా డబ్బులు లేక ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నాడు. ఈ విషయాన్ని గమనించిన కొందరు స్థానికులు వెంటనే అత్యవసర సేవలకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతురాలి కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పోలీసులు విషయాన్ని ఇన్‌స్పెక్టర్ విజయవర్ధన్ దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. మృతురాలికి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు అయ్యే ఖర్చును తన సొంతంగా భరిస్తూ, ఆమెకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించేలా చర్యలు చేపట్టారు.

పోలీసు అంటే భరోసా..

చట్టాన్ని అమలు చేయడంతో పాటు ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని ఇన్‌స్పెక్టర్ విజయవర్ధన్ తన చర్యతో చాటిచెప్పారు. చివరి ప్రయాణంలోనూ దిక్కులేని స్థితిలో ఉన్న నిరుపేద మహిళకు గౌరవప్రదమైన వీడ్కోలు లభించేలా చేసిన ఆయన మానవీయ స్పందనకు స్థానికులు అభినందనలు తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే చేయి.. అధికారాన్ని మించిన మానవత్వానికి ప్రతీకగా నిలిచింది.

# సీఎంఆర్ బియ్యం బకాయిలపై కఠిన చర్యలు...

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- పవన సుత రైస్ మిల్ రూ.12.28 కోట్ల డిఫాల్ట్**

**- ఖరీఫ్, రబీ 2021-22కు సంబంధించి 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి**

**- డిఫాల్ట్ మిల్లర్‌తో పాటు ట్రక్ చిట్టీల్లో సంతకాలు చేసిన మరో వ్యక్తిపై కేసు నమోదు**



పెద్దపల్లి, టౌన్ ఆగస్టు-28:( విజన్ ఆంధ్ర ) : మంథని మండలంలోని పవన సుత రైస్ మిల్ సీఎంఆర్ బియ్యం డిఫాల్ట్‌కు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథనిలోని రావికంటి పవన్ కుమార్ యాజమాన్యంలోని పవన సుత రైస్ మిల్‌కు ఖరీఫ్, రబీ 2021-22 సీజన్లలో మొత్తం 5,798.080 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించగా, దానికి సమానంగా 3,891.295 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉందని తెలిపారు. అయితే మిల్లర్ ఇప్పటివరకు 1,069.380 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మాత్రమే ఎఫ్‌సీఐ/టీజీఎస్‌సీఎస్‌సీఎల్‌కు అందించారని పేర్కొన్నారు. దీంతో 2,821.915 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం బకాయి ఉన్నట్లు తెలిపారు. ఇది 4,211.813 మెట్రిక్ టన్నుల సమాన ధాన్యానికి సమానమని, దీని విలువ రూ.9,82,51,492గా ఉందని పేర్కొన్నారు. 25 శాతం పెనాల్టీ రూ.2,45,62,873 కలిపి మొత్తం డిఫాల్ట్ మొత్తం రూ.12,28,14,365గా నిర్ధారించినట్లు తెలిపారు. రబీ 2021-22కు సంబంధించి పవన సుత రైస్ మిల్లుకు అప్పగించిన ధాన్యాన్ని మంథనిలోని శ్రీలక్ష్మి ఎంఆర్ఎం సూరయ్య పల్లి మిల్లుకు తరలించినట్లు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి పీపీసీల ద్వారా సమర్పించిన ట్రక్ చిట్టీలు, జాయింట్ సంతకాలను అధికారులు పరిశీలించగా, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం, సూరయ్యపల్లికి చెందిన భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్ సంతకాలు ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి అప్పగించిన ధాన్యం స్వీకరణ, అంగీకారానికి సంబంధించిన ట్రక్ చిట్టీల్లో నవీన్ కుమార్ సంతకాలు ఉన్న నేపథ్యంలో ఆయన పాత్రపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పవన సుత రైస్ మిల్ యాజమాని రావికంటి పవన్ కుమార్, శ్రీలక్ష్మి ఎంఆర్ఎం భాగస్వామి వొల్లాల నవీన్ కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ధాన్యం, సీఎంఆర్ బియ్యం విషయంలో డిఫాల్ట్‌కు పాల్పడిన మిల్లర్లపై ప్రభుత్వ ఆదేశాల మేరకు కేసులు, రికవరీ తదితర చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28,(విజన్ ఆంధ్ర ) : ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రతినిత్యం నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్ నిర్మాణం, పైప్ లైన్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఆసుపత్రిలోని పనులను పరిశీలించి వేగవంతం చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తరగతి గదులు, వంటశాలను పరిశీలించి వంట సిబ్బంది ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, రీ సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు. ఎస్ ఐ ఆర్ నోటీసుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. భూముల రీ సర్వే లో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ, అటవీ భూములు, గ్రామాల హద్దుల నిర్ధారణ సమర్థవంతంగా చేపట్టాలని, రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోటపల్లి లో... అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ఎస్ ఐ ఆర్, భూముల రీ సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, భూముల రీ సర్వే నిర్వహణలో అధికారులు నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని, సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీకీ ప్రత్యేక చర్యలు

**- తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే ధ్యేయం**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



గద్వాల ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు పంపించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని 79-గద్వాల, 80-అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించడమే కాక తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలను నిర్వహించామన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల వారీగా నిర్వహించిన ఈ సభల్లో ముసాయిదా ఓటరు జాబితాలోని ఓటర్ల వివరాలు, నోటీసుల పంపిణీ, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సంబంధిత బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఇతర ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలోని మొత్తం 594 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 1,49,281 నోటీసులు జనరేట్ చేయడం పూర్తయిందన్నారు. ఇప్పటివరకు 11,385 నోటీసులు పంపిణీ చేయగా, 1,37,896 నోటీసులు పంపిణీ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నోటీసుల పంపిణీ శాతం 7.63గా నమోదైనట్లు పేర్కొన్నారు. గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 78,338 నోటీసులు జనరేట్ చేయగా, 4,445 మందికి ఇప్పటివరకు నోటీసులు పంపిణీ చేశారన్నారు. అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 291 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 70,943 నోటీసులు జనరేట్ చేయగా, 6,940 నోటీసులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలాల వారీగా కేటీ దొడ్డి 23.62%తో అత్యధిక నోటీసుల పంపిణీ శాతం నమోదు చేయగా, ఇటిక్యాల 16.30%, ఎర్రవల్లి 14.42%, ఐజ 12.33%తో తదుపరి స్థానాల్లో ఉన్నాయన్నారు. గ్రామ, వార్డు సభల ద్వారా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, నోటీసులు అందుకున్న ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును కాపాడుకునేందుకు అవసరమైన పత్రాలను సమర్పించి ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. నిర్దేశిత తేదీల్లో ఎన్నికల సంఘం సూచించిన ఏవేని 11 గుర్తింపు కార్డులతో హియరింగ్ కు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. పెండింగ్ నోటీసుల పంపిణీని వేగవంతం చేసి, పోలింగ్ స్టేషన్ ల వారీగా పురోగతిని పర్యవేక్షించాలని సంబంధిత ఈఆర్వో లు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు, బిఎల్ఓ లను ఆదేశించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# టాస్, ఉల్లాస్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): టాస్, ఉల్లాస్ కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో టాస్, ఉల్లాస్ కార్యక్రమాల అమలుపై ఆయన సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 20న జరగనున్న ఉల్లాస్ పరీక్షకు 17,292 మందిని లక్ష్యంగా ఎంపిక చేయగా, ఇప్పటివరకు 12,532 మందిని సిద్ధం చేశామని, మిగిలిన వారికి రిమిడియల్ తరగతులు నిర్వహించి వంద శాతం ప్రగతి సాధించాలని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, ఏపీఎంలు సమన్వయం చేసుకొని వయోజనులకు పుస్తకాలు పంపిణీ చేసి పరీక్ష రాయిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల గడువు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆగస్టు 31 వరకు ఉందని కలెక్టర్ వెల్లడించారు. పదవ తరగతికి 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్ కు 15 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు మహిళలకు నిర్దేశించిన ఫీజులు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిఆర్డీఏ, మెప్మా, డీడబ్ల్యూఓ, డీపీఓ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రవేశాలు, లక్ష్యాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం టాస్ (ఓపెన్ స్కూల్) పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మాధవి, వయోజన విద్యా శాఖ డిడి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్, డిఆర్డీఓ రవీందర్, డిపిఓ రమేష్, పిఓ శ్రీనివాస్, డీఎంఅండ్హెచ్‌వో సాధన, టాస్ కోఆర్డినేటర్ ఎన్.అశోక్ తదితర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# అన్నా తమ్ముడికి రాఖీ కడుతున్న తోబూటు చతుర దీక్ష



రంగారెడ్డి జిల్లా బ్యూరో,ఆగస్టు 28, ( విజన్ ఆంధ్ర ): అన్నదమ్ములు అక్క చెల్లెలు మధ్య బంధం చాలా ప్రత్యేకమైనది దానిని మాటల్లో వర్ణించలేము రంగారెడ్డి జిల్లాలో గ్రామ, గ్రామాన రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తోబూతువుల మధ్య ఉన్న సంబంధము ఎంతో గొప్పది. ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోనూ దీనికి ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. అయితే భారతదేశం విషయానికి వస్తే తోబుటుల ప్రేమకు అంకితమైన రక్షాబంధన్ అనే పండుగ ఉండటం వల్ల ఈ బ్బందానికి మరింత ప్రాముఖ్యత లభిస్తుంది . ఇది తోబుట్టువుల మధ్య ప్రేమకు ప్రత్యేకంగా భారత దేశంలో మరియు నేపాల్ వంటి దేశాలలో జరుపుకునే ఒక ప్రత్యేక హిందూ పండుగ రక్షాబంధన్. ఈ పండుగను శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ పండుగ రక్ష మరియు బంధన్ అనే రెండు పదాల కలయిక సంస్కృత పరిభాష ప్రకారం ఈ పండుగకు రక్షణ బంధం అని అర్థం. రక్ష అంటే రక్షణ బంధన్ అంటే ముడివేయడం, ఈ పండుగ మొత్తం మీదా కేవలం రక్త సంబంధీకుల మధ్య మాత్రమే కాకుండా తోబుట్టువుల మధ్య ఉండే శాశ్వతమైన ప్రేమకు ప్రతీక గా నిలుస్తోంది. దీనిని అక్కచెల్లెళ్ల మరియు వదిన ఆడపడుచుల మరియు మేనల్లుల్ల వంటి ఇతర సంబంధికుల మధ్య కూడా జరుపుకుంటారు.

# సర్ నోటీసులపై పంచాయితీల్లో విచారణ

ఆదిలాబాద్,ఆగస్ట్28 : ఆదిలాబాద్ జిల్లా దస్తూరాబాద్ మండలంలో సర్ పక్రియలో భాగంగా నోటీసులు అందిన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసీల్దార్ యాదవ్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29 నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో విచారణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన విచారణ తేదీన ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయానికి హాజరై సరైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకదాన్ని సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. మండలంలో మ్యాపింగ్ కాని ఓటర్లు 372 మంది ఉండగా, పేర్లు, చిరునామాల్లో తప్పులు ఉన్న ఓటర్లు 2,976 మంది ఉన్నట్లు తహసీల్దా ర్ వివరించారు. మొత్తం 3,348 మంది ఓటర్లకు నోటీసులు అందజేయ నున్నట్లు తెలిపారు. ఓటర్లు నిర్ణీత గడువులోగా విచారణకు హాజరై అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని కోరారు.

# 24 ఏళ్ల తర్వాత కుమారుడితో ఇంటి ముందు మహిళ ధర్నా

**- డీఎన్ఏ పరీక్షకు సిద్ధమన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి**



గద్వాల ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : గద్వాల పట్టణంలోని భీంనగర్ కాలనీలో 24 ఏళ్ల క్రితం జరిగినట్లు చెబుతున్న ఓ ఘటనపై వివాదం నెలకొంది. తన కుమారుడికి ఓ వ్యక్తే తండ్రి అని ఆరోపిస్తూ ఓ మహిళ అతని ఇంటి ముందు ధర్నాకు కూర్చుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. స్థానికుల సమాచారం ప్రకారం.. సుమారు 24 ఏళ్ల క్రితం తాను ఇంటి పని మనిషిగా పనిచేస్తున్న సమయంలో ఇంటి యజమాని కుమారుడు తనపై తప్పు చేశాడని మహిళ ఆరోపిస్తోంది. ఆ ఘటనలోనే తనకు కుమారుడు జన్మించాడని, అయితే ఇంతకాలం ఈ విషయంపై ఎలాంటి చర్య తీసుకోలేదని తెలిపింది. ప్రస్తుతం తన కుమారుడిని తీసుకొచ్చి, అతడే తండ్రి అని ఆరోపిస్తూ న్యాయం చేయాలని కోరుతోంది. ఈ విషయంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి మాత్రం తాను ఎలాంటి తప్పు చేయలేదని చెప్పినట్లు సమాచారం. మధ్యవర్తుల సమక్షంలో ఇరువర్గాల మధ్య చర్చ జరగగా, 24 ఏళ్ల తర్వాత కుమారుడిని తీసుకొచ్చి తానే తండ్రినని చెబుతున్నారని, అందుకు ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించినట్లు తెలిసింది. దీనిపై మధ్యవర్తి స్పందిస్తూ.. పిల్లలు తమవారేనని తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆధారాలు చూపించరని వ్యాఖ్యానించినట్లు సమాచారం. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తాను డీఎన్ఏ పరీక్షకు సిద్ధంగా ఉన్నానని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు స్థానికులు తెలిపారు. మహిళ ఇంటి ముందు ధర్నా చేస్తుండటంతో కాలనీవాసులు అక్కడ ఏం జరుగుతుందోనని ఆసక్తిగా గమనిస్తున్నారు. 24 ఏళ్లుగా ఈ విషయాన్ని ప్రస్తావించకుండా ఇప్పుడు కుమారుడితో కలిసి ధర్నాకు దిగడంపై స్థానికుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ వ్యవహారంలో వాస్తవాలు డీఎన్ఏ పరీక్షతోనే తేలే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇరువర్గాలు చట్టపరమైన మార్గంలో ముందుకు వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు. ఇట్టి విషయం పై అధికారికంగా ఎలాంటి ఫిర్యాదు నమోదైందా అనే విషయం స్పష్టంగా తెలియాల్సి ఉంది.

# పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలకు చెక్

**- వనపర్తిలో 'డ్రై డే' పరిశీలించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19, 20, 8వ వార్డుల్లో నిర్వహించిన 'డ్రై డే' కార్యక్రమంలో ఆయన పాల్గొని పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందిస్తున్న నివారణ సూచనలు, అవగాహన కార్యక్రమాలపై ఆరా తీశారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు చేపడుతున్న యాంటీ లార్వా ఆపరేషన్లను తనిఖీ చేశారు. ?అనంతరం పురపాలక అధికారులకు, సిబ్బందికి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. వార్డుల్లో ఎక్కడా మురుగు లేదా మంచినీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలి. దోమల వృద్ధికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో నిరంతరం యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించాలి. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ తమ ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు, కూలర్లు, కుండల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ?ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల నివారణలో అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) భాస్కర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, పురపాలక అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# తోబుట్టువుగా అండగా ఉంటా.

**- నియోజకవర్గానికి పెద్దన్నలా పనిచేస్తా**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**- వనపర్తిలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు**

**- రాఖీ కట్టిన మహిళలకు ఆప్యాయంగా చీరల పంపిణీ**







వనపర్తి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : వనపర్తి నియోజకవర్గంలో రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆత్మీయత, అన్నాచెల్లెళ్ల అనుబంధం వెల్లివిరిసింది. నియోజకవర్గ పరిధిలోని మహిళలు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టిన ప్రతి సోదరినీ ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన సోదర ప్రేమకు ప్రతీకగా మహిళలందరికీ చీరలను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. రాఖీ కేవలం ఒక దారం కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, నమ్మకం, బాధ్యతలకు శ్రేష్ఠమైన ప్రతీక అని పేర్కొన్నారు. "నన్ను అన్నగా భావించి రాఖీ కట్టిన ప్రతి ఒక్కరినీ నా తోబుట్టువుగా చూసుకుంటా. మీకు ఏ కష్టం, సమస్య వచ్చినా సంకోచించకుండా నా దృష్టికి తీసుకురండి.. పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా" అని స్పష్టమైన భరోసానిచ్చారు. మహిళల భద్రత, సంక్షేమం, ఆత్మగౌరవానికి మొదటి ప్రాధాన్యమిస్తూ, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటి పెద్దన్నగా నియోజకవర్గ ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామినవుతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి తమ సమస్యలను సొంత కుటుంబ సభ్యుడిలా భావించి పరిష్కరిస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు హర్షం వ్యక్తం చేశారు. పండుగ పూట తమను పిలిచి చీరలు బహూకరించి ఆప్యాయత చూపడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా సాగిన ఈ రాఖీ వేడుకలు అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటిచెప్పాయి.

# కార్యాలయాల చుట్టూ తిరగొద్దు..

**- వాట్సాప్, ఈ-మెయిల్‌తోనే సమస్యలు పరిష్కరించాలి**

**- గరిష్ఠంగా వారం రోజుల్లోనే దరఖాస్తుల నివారణ**

**- విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు 2-3 రోజుల్లో ఇవ్వాలి**

**- పానగల్ గ్రామసభ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు**







వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వాట్సాప్ లేదా ఈ-మెయిల్ ద్వారా పంపిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి ప్రింట్ తీసుకొని పరిష్కరించాలని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శుక్రవారం వనపర్తి జిల్లా పానగల్ జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీల దరఖాస్తులపై నిర్వహించిన గ్రామసభ సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజలు తమ రోజువారీ పనులు వదులుకుని నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అధికారుల వైఖరిలో మార్పు రావాలని మంత్రి స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు తమ చిరునామా, ఫోన్ నంబర్‌తో పంపే వినతులపై అధికారులు గరిష్ఠంగా వారం రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను 2 నుంచి 3 రోజుల్లోగా పరిష్కరించాలన్నారు. గత రెండున్నర ఏళ్లలో నమోదైన ఫిర్యాదులు, పరిష్కారాలు, పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ల సమక్షంలో మంత్రి సమీక్షించారు. భూసమస్యలు, విద్యుత్ శాఖలకు చెందిన పెండింగ్ కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, పలు దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరై, ఆర్థిక స్థోమత లేక నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తదుపరి సమీక్షా సమావేశంలో వారికి బ్యాంకు రుణాలు ఇప్పించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు 4వ విడత నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గ్రామ, మండల స్థాయి సమస్యలను ఎప్పటికప్పుడు మండల స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, డీఆర్వో తిరుపతయ్య, తహసీల్దార్ కార్తిక్, ఎంపీడీఓ గోవిందరావు, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, పానగల్ సర్పంచ్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడువులోగా పూర్తి చేయాలి

***అధికారులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం***



మహబూబ్ నగర్ ఆగస్టు 28 విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, హౌసింగ్ ఏఈలతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఫామ్ పాండ్లు, సోక్ పిట్లు, లేబర్ రిపోర్టులు, ఇందిరమ్మ ఇళ్లు, వీబీ-గ్రామీణ ఉపాధి కార్యక్రమాలు (ఎదీ-+=ూవీ+), చేయూత పింఛన్లు, వనమహోత్సవం తదితర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ప్రతి కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులు, ఎదురవుతున్న సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఫామ్ పాండ్లు, సోక్ పిట్ల నిర్మాణ పనులతో పాటు ఉపాధి హామీ పథకానికి సంబంధించిన లేబర్ రిపోర్టులను ఎప్పటికప్పుడు నమోదు చేసి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. అలాగే చేయూత పింఛన్లకు అర్హత ఉన్న లబ్ధిదారులకు పథకం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా చేపట్టిన మొక్కల నాటే కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను సాధించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీసీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఓ నరసింహులు, పీడీ హౌసింగ్ ఉపేందర్ రెడ్డి, అదనపు డీఆర్డీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : ?వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నిర్వహించిన గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి తండాను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి తండాలో ఇల్లు లేని అర్హులైన గిరిజన కుటుంబాలన్నింటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.32 తండా గ్రామపంచాయతీల్లో సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణం చేపడతాం. ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు "శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ ప్రాజెక్ట్"గా పేరు మారుస్తున్నాం. ప్రతి తండాకు బీటీ రోడ్డు, హెల్త్ సెంటర్, తాగు, సాగునీటి సౌకర్యం కల్పిస్తాం. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తాం. పోడు భూముల సమస్యలను పరిష్కరించడంతో పాటు పాత, కొత్త సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటాం వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ఇప్పటివరకు రూ. 2,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమేష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాల్యానాయక్, దిశా కమిటీ సభ్యుడు రవి నాయక్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేళ అదనపు బస్సు చార్జీలపై బీజేపీ వినూత్న నిరసన

**- ప్రయాణికులతో రాఖీలు కట్టించుకుని నిరసన**

**- స్పెషల్ బస్సుల పేరుతో అదనపు చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఆగస్టు 28: రక్షాబంధన్ పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులపై 'స్పెషల్ బస్సులు' పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి ఆధ్వర్యంలో శుక్రవారం కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండులో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆర్టీసీ ప్రయాణికులతో రాఖీలు కట్టించుకుని నిరసన తెలిపారు. రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి పర్వదినం సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రజలపై అదనపు బస్సు చార్జీల భారం మోపడం దారుణమని బీజేపీ నాయకులు విమర్శించారు. ప్రజలకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం, అదనపు చార్జీల పేరుతో వారి జేబులపై భారం మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పండుగ సమయంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనపు బస్సులు నడపడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే 'స్పెషల్ బస్సులు' పేరుతో ప్రయాణికుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేయడాన్ని మాత్రం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పండుగల సందర్భంగా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా సాధారణ చార్జీలతోనే అదనపు బస్సులను నడపాలని కోరారు. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి అదనపు చార్జీలను తగ్గించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, యువజన మోర్చా నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ ప్రయాణికులు పాల్గొన్నారు.

# మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమీక్ష సమావేశం


**- ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్**



అలంపూర్ ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పిసిసి వైస్ ప్రెసిడెంట్ ఇంచార్జి కొండేటి మల్లయ్య, డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి , అబ్జర్వర్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. పిసిసి ఆదేశాల మేరకు జోగుల గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో నూతనంగా నియమింపబడిన మండల అధ్యక్షులతో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ అధ్వర్యంలో నియోజక వర్గంలోని అన్ని మండలాల మండల అధ్యక్షులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి మండల అధ్యక్షులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్రింది స్థాయి వరసకు తీసుకెళ్లాలని, నాయకులను కార్యకర్తలను సమన్వయంతో కలిసి కట్టుగా నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జీలు పిసిసి వైస్ ప్రెసిడెంట్ కొండేటి మల్లయ్య ,గద్వాల జిల్లా అబ్జర్వర్స్ శ్రీనివాస్ గౌడ్ , జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి,అలంపూర్ నియోజక వర్గంలోని కొత్త పాత మండల అధ్యక్షులు, మార్కెటి కమిటీ చైర్మెన్ దొడ్డప,వైస్ చైర్మెన్ కుమార్,మరియు పట్టణ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన ఐజ ట్రాఫిక్ రూల్స్

**- ఇష్టానుసారంగా షాప్ ల ముందు వాహనాల పార్కింగ్,**



ఐజ: విజన్ ఆంధ్ర పత్రిక ఆగస్టు 28 జోగులాంబ గద్వాల జిల్లా ఐజ కొత్త బస్టాండ్ ముందు ఇష్టానుసారంగా వాహనాల పార్కింగ్‌తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐజ పట్టణంలోని కొత్త బస్టాండ్ ముందు రోడ్డుపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం వల్ల ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలకు కూడా అవకాశం ఏర్పడుతోంది. గత నాలుగు రోజుల కింద ట్రాఫిక్ వల్ల రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. సంబంధిత పోలీస్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ పార్కింగ్‌ను నియంత్రించి, ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఐజ మున్సిపాలిటీ అధికారులు, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లను కూడా నియంత్రించాలి. కొత్త బస్టాండ్ ముందు పార్కింగ్‌కు క్రమబద్ధమైన ఏర్పాట్లు చేయాలి. గాడి తప్పిన ఐజ ట్రాఫిక్ రూల్స్‌పై అధికారులు దృష్టి సారించాలని అయిజ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# తక్కువ ధరకే నాణ్యమైన బోల్ట్ ఇట్ ఇంజిన్ ఆయిల్..!

**- నాచారం పారిశ్రామిక వాడలో లాంఛనంగా ప్రారంభశీ..!**





కాప్రా/ ఆగస్టు 28(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నాచారం ఇండస్ట్రీస్ ప్రాంతంలో ఈవీ జాజ్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బోల్ట్ ఇట్ ఎక్స్‌ప్రెస్' ఇంజిన్ ఆయిల్‌ను శుక్రవారం సంస్థ కార్యాలయంలో ప్రారంభించారు. టీపీసీసీ జాయింట్ కన్వీనర్ రేగులపాటి రమ్యారావు, సంస్థ చైర్మన్ అంకుల్ అగర్వాల్, రూపేష్ షా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజన్ శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ఉత్పత్తిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ధరకే నాణ్యమైన ఇంజిన్ ఆయిల్ అందుబాటులోకి రావడం నగర వాహనదారులకు ప్రయోజనకరమన్నారు. ఇప్పటికే వినియోగదారుల్లో మంచి గుర్తింపు పొందిన ఈవీ జాజ్ మొబిలిటీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బోల్ట్ ఇట్ సూపర్ యాప్' ఎంతోమందికి ఉపయోగపడుతోందని తెలిపారు.

# భూ భారతి రీ-సర్వేలో ఖచ్చితత్వమే కీలకం

**- కొత్తపేటలో రోవర్ యంత్రంతో కొనసాగుతున్న భూముల రీ-సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



బోయినపల్లి, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో): భూ భారతి కింద చేపడుతున్న భూముల రీ-సర్వే పనులను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు. బోయినపల్లి మండలం కొత్తపేటలో రోవర్ యంత్రంతో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రోవర్ సర్వే యంత్రం ద్వారా భూముల వివరాలను ఏ విధంగా సేకరిస్తున్నారో పరిశీలించిన అదనపు కలెక్టర్, సర్వే ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూ భారతి కింద రీ-సర్వే పనులను నిర్దేశిత ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలో సర్వే చేపడుతున్న విషయాన్ని రైతులకు ముందుగానే తెలియజేయాలని, భూముల వివరాలను పూర్తి పకడ్బందీగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ షరీఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కేటిదొడ్డి పోలీస్ స్టేషన్‌లో రాఖీ పండుగ వేడుకలు

**- ఎస్సై పి.శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది కి రాఖీ కట్టిన మహిళ కానిస్టేబుల్**





కేటీ దొడ్డి ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఆత్మీయ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ ధానేశ్వరీ ఎస్ఐ పి.శ్రీనివాసులు కు, తమ సహచర పోలీసు అధికారులకు, సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పోలీసు సిబ్బంది కూడా మహిళా పోలీస్ అధికారికి రాఖీ కట్టి సోదర సోదరీ భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పి. శ్రీనివాసులుకు మహిళా పోలీస్ అధికారి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,రాఖీ పండుగ సోదరభావానికి, ఆప్యాయతకు, పరస్పర రక్షణకు ప్రతీక అని ఈ సందర్భంగా ఎస్సై పేర్కొన్నారు. తోబుట్టువుల మధ్య ఆప్యాయత, ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను స్టేషన్ అధికారులు, సిబ్బంది ఒకే కుటుంబ సభ్యుల్లా ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. పోలీస్ కుటుంబంలో ఐకమత్యం, స్నేహపూర్వక వాతావరణం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దైవ దర్శనానికి వెళ్లి గుండెపోటుతో ఏ.ఎస్సై కన్నయ్య మృతి

**- నిబద్ధత కలిగిన పోలీసు అధికారిని కోల్పోయాం...**

**- జిల్లా పోలీసు వ్యవస్థకు తీరని లోటు:**

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**



గద్వాల ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఏ.ఎస్సై కన్నయ్య గారు అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు. శాంతినగర్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రస్తుతం జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.ఎస్సై కన్నయ్య గురువారం రాత్రి తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లి, మొక్కు తీర్చుకునే క్రమంలో మెట్ల మార్గం గుండా కాలినడకన కొండపైకి వెళ్తుండగా, ప్రయాణం చివరి దశలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. 1989 బ్యాచ్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన కన్నయ్య తన సుదీర్ఘమైన 37 సంవత్సరాల 8 నెలల పోలీసు సేవలో హెడ్ కానిస్టేబుల్‌గా, అనంతరం ఏ.ఎస్సైగా పదోన్నతులు పొందుతూ వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల్లో విశేష సేవలు అందించారు. తన విధుల్లో నిబద్ధత, సౌమ్యత, బాధ్యతాయుతమైన పనితీరుతో ఉన్నతాధికారులు, తోటి పోలీసు సిబ్బంది, ప్రజల మన్ననలు పొందారు. ప్రస్తుతం జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌గా ఎంతో బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజాసేవలో కొనసాగుతున్న కన్నయ్య ఆకస్మిక మృతి అత్యంత బాధాకరమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించిన మంచి అధికారి, మంచి మనిషిని కోల్పోవడం జిల్లా పోలీసు వ్యవస్థకు తీరని లోటు అని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కె. శంకర్, జిల్లా పోలీసు అధికారులు, సహచర ఉద్యోగులు కన్నయ్య గారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం 30,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కన్నయ్య తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. కన్నయ్య కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, పోలీసు వ్యవస్థ తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

# జిన్నారం పోచమ్మ తల్లి జలాధివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా శుక్రవారం పోచమ్మ తల్లి విగ్రహానికి జలాధివాసం, హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. జలాధివాస కార్యక్రమానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందిన అనంతరం భక్తులతో కలిసి జలాధివాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పఠాన్ చెరువుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలతో జిన్నారం ప్రాంత ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.



పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, పూజా కార్యక్రమాల నిర్వహణ, భక్తుల సౌకర్యాలపై నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు. జలాధివాసం సందర్భంగా పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, హోమాది కార్యక్రమాలు నిర్వహించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం జి.వెంకటేశం గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లారం కోలాన్ బాల్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ నక్కర్తి జనార్దన్, జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాపరెడ్డి, గద్దె సుష్మ గణేష్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు, ఏర్పుల, పోతరాజు, బ్యాగరి, డప్పుల, ఏనుమండుగురు మాదుగుల,చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, వడ్ల, పలువురు వతందారులు,భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాకొండ ఖిల్లా ను పర్యాటక కేంద్రగా గుర్తించాలి - చరిత్ర కారులు

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ఆంధ్ర ఆగస్ట్ 28:- నిజామాబాదు జిల్లా బాల్కొండ ఖిల్లని పర్యాటక కేంద్రగా గుర్తించాలని పురాతన ఖిల్లా పై చరిత్ర కారులు బృందం అభిప్రాయపడింది.ప్రముఖ చరిత్ర కారులైన కంద కుర్తి ఆనంద్ రావు, కంకణాల రాజేశ్వర్, సీరియల జగన్ (న్యాయవాది) మాజీ సర్పంచ్ లైన తౌటి గంగాధర్, బుస నరహరి అల్లకోశీడ ఖిల్లా పరిరక్షణ సమితి బాద్యులు బి. ఆర్. నర్సింగ్ రావు, డా,, పవన్ కుమార్,సత్వావే సంతోష్ తదితరులు ఖిల్లా పూర్వ చరిత్రను వివరిస్తూ 1059 లో అల్లయ్య, కొండయ్య మల్ల యోధులు చే అల్లకొండ నిర్మాణం జరిగి నట్లు చరిత్ర ఆధారాలతో తెలుస్తుశీదని. అల్ల కొండను పాలించిన చివరి రాజైన "ఖాజా అతి హుళ్ల ఉసేని" (బీదర్)"అల్లకొండ" సామ్రాజ్యంనికి కారకులు ఎవరని తెలుసుకున్న తర్వాత అల్లయ్య కొండయ్యల పేరుతోనే "అల్లకొండ" నామకారణం చేశారని వీరి ప్రతి రూపాలను శిలలో చెక్కించి ఖిల్లా 2 వ ద్వారం వద్ద ప్రతిస్టించిన్నారని తెలుస్తుందని " చరిత్ర తెలియని వాడు చరిత్ర హీనుడే " అలా అని "చరిత్ర తెలిసిన వాడు చరిత్ర కారుడు అవుతాడ " ని వారు వివరించారు.ఖిల్లా మరమ్మత్తులతో పాటు పర్యటన కేంద్రం గ చేయాలని కోరుతూ తేదీ 10-01-2026 రవీంద్ర భారతి లో జరిగిన కొత్త తెలంగాణ సదస్సు లోఅల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ద్వారా లేఖ నెం 09/2024-2026,తేదీ 10-01-2026.పూరవస్తు శాఖ డైరెక్టర్ డా,, కూతడి అర్జున్ రావుతో పాటు సంబంధిత అధికారులకు వినతి పత్రాలను సమర్పించారని వారు వివరించారు.

**సృష్టి కంటే చరిత్ర గొప్పది**

సృష్టి కంటే చరిత్ర గొప్పదని పురాతన కట్టడాలను రక్షించుకొనే బాధ్యత అల్లకొండ లొ పుట్టిన ప్రతి పౌరుడిపై ఉందని ప్రముఖ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు మీర చెంద్ర శేఖర్ అన్నారు. "అల్ల కొండ ఊరు ఉద్భవశీ - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " పుస్తక లో ఊరు చరిత్ర ను వివరించిన నర్సింగ్ రావు ను అభినదించారు.



**ఆకాశంలో చుక్కలు వెలుస్తా యు**

సృష్టిలో ఒక కవి జన్మిస్తే ఆకాశంలో చుక్కలు వెలు స్తాయని - అలాగే గొప్ప నాయకులు మరణిస్తే ఆకాశం లోని చుక్కలు రాలుతాయని " అలాగే సృష్టి లో కవులు రచయితలు ఉన్నంత కాలం కళాకారులు రచించిన చరిత్రలే భావి తరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచి పోతాయని తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయ వాది ఏ. శంకర్ అభిప్రాయ పడ్డారు.

**ఖిల్లా కట్టడాలు అంతరించి పోవడానికి ప్రధాన కారణాలు నాలుగు**

బాల్కొండ పురాతన ఖిల్లా పూర్వ అల్లకొండ ఖిల్లా కట్టడాలు అంతరించి పోవడానికి (04) ప్రధాన కారణాలని వాటిలో 1).బాల్కొండ ప్రజలు చరిత్ర తెలుసుకోలేక పోవడం. 2).బాల్కొండ ప్రజల్లో ఐక్య మత్యం లేక పోవడం. 3).బాల్కొండ ప్రజలు పూర్వ సాంకృతి, సాశీప్రదాయాలు వది లేయడం. 4).బాల్కొండ ఖిల్లాను రాష్ట్ర పర్యాటక శాఖ మరియు కేంద్ర ప్రభుత్వాలు పురాతన కట్టడాల పున : నిర్మాణాలు చేయక పోవడశీతో పాటు పర్యటక కేంద్రం చేయక పోవడం పై నాలుగు కారణాల వల్లనే పూర్వ కట్టడాలు శితిలా వస్థలో ఉన్నాయని ప్రముఖ బాల్కొండ కు చెందిన కే. గంగా నర్సయ్య తన అభిప్రాయంలో అవేదన వ్యక్తం చేసారు.అల్ల కొండ ఖిల్లా అభివృద్ధి కోసం భారత ప్రధాన మంత్రికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రికి వినతులు పంపామని టి. మహేష్ వివరించారు.

పరిష్కారాలు:

- ఖిల్లా భూములను రక్షించాలి.
- ఖిల్లా కట్టడాలను మరమత్తు చేయాలి.
- ఖిల్లా చరిత్ర గురించి ప్రజలకు తెలియజేయాలి.

# వర్షాభావం ఓ వైపు... నాసిరకం ఎరువులు మరోవైపు!

**- రైతుల పంటలపై వరుస దెబ్బలు.. ఫర్టిలైజర్ షాపుల ఇష్టారాజ్యం**

**- అమ్మిన ఎరువులు, విత్తనాలతో పంటలు ఎదగక నష్టపోతున్న రైతులు**

**- తూతూమంత్రంగా తనిఖీలు.. నిబంధనలకు తూట్లు పొడుస్తున్న వ్యాపారులు**

మర్పల్లి, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): అసలే ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఆశించిన స్థాయిలో ఎదగక రైతులు తీవ్రంగా నష్టపోతుంటే.. మరోవైపు కొందరు ఫర్టిలైజర్ షాపుల నిర్వాహకులు నాసిరకం ఎరువులు, విత్తనాలను రైతులకు అంటగడుతూ మరింత నష్టాల్లోకి నెడుతున్నారనే ఆరోపణలు మండలంలో వెల్లువెత్తుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలకు తోడు నకిలీ, నాసిరకం వ్యవసాయ ఉత్పత్తుల బెడద రైతులను నట్టేట ముంచుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏ విత్తనం మంచిది.. ఏ ఎరువు పంటకు అనుకూలం.. ఏ మందు వినియోగించాలనే విషయాలపై పూర్తిస్థాయి అవగాహన లేని రైతులు ఫర్టిలైజర్ షాపు యజమానుల సలహాలపై ఆధారపడుతున్నారు. ఇదే అదునుగా కొందరు వ్యాపారులు అధిక లాభాల కోసం నాసిరకం విత్తనాలు, ఎరువులను రైతులకు విక్రయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. షాపుల నిర్వాహకులు



సూచించిన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సాగు చేసినప్పటికీ పంటలు ఆశించిన స్థాయిలో ఎదగకపోవడంతో పెట్టుబడులు సైతం తిరిగి రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**60 ఎకరాల్లో పంట నష్టం.. కలెక్టర్‌కు ఫిర్యాదు**

ఇటీవల కోట మర్పల్లి గ్రామంలో పంటలు దెబ్బతిన్నాయని రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సుమారు 60 ఎకరాల మేర పంట నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించినప్పటికీ.. నష్టానికి అసలు కారణాలపై సమగ్రంగా విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. కేవలం పంటలను పరిశీలించి వెళ్లిపోవడం కాకుండా విత్తనాలు, ఎరువుల నాణ్యతను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని రైతులు అంటున్నారు.

**ఎరువులు సరిగ్గా పనిచేయక.. షాపు యజమానిని నిలదీసిన రైతులు**

మర్పల్లి మండల కేంద్రంలోనూ కొంతమంది రైతులు ఓ ఫర్టిలైజర్ షాపులో కొనుగోలు చేసిన ఎరువులను పంటలకు వినియోగించినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదని వాపోతున్నారు. పంటలు ఎదగకపోవడంతో షాపు యజమానిని రైతులు నిలదీయగా.. పంట నష్టానికి పరిహారం అందించినట్లు వారు తెలిపారు. నాసిరకం ఎరువులు విక్రయించి నష్టం జరిగిన తర్వాత పరిహారం ఇవ్వడం కంటే.. నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే రైతులకు ఇలాంటి ఇబ్బందులే ఉండవని రైతులు స్పష్టం చేస్తున్నారు.

**తనిఖీలు ఎక్కడ.. చర్యలు ఎక్కడ?**

మండలంలోని ఫర్టిలైజర్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అప్పుడప్పుడు తనిఖీల పేరుతో హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారని రైతులు విమర్శిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నప్పటికీ కఠిన చర్యలు తీసుకోవడం లేదని వారు మండిపడుతున్నారు.రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందేలా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులపై ఉందని, ప్రతి ఫర్టిలైజర్ షాపులో విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు, మందుల నాణ్యతను తనిఖీ చేయాలని రైతులు కోరుతున్నారు. రికార్డులు, బిల్లులు, నిల్వలు, అనుమతులు పరిశీలించడంతో పాటు అనుమానాస్పద ఉత్పత్తుల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి మర్పల్లి మండలంలోని అన్ని ఫర్టిలైజర్ షాపులను జల్లెడ పట్టాలని రైతులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నాసిరకం ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్నట్లు తేలితే వారి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల కష్టార్జితాన్ని కాపాడేందుకు అధికారులు కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# జగద్గిరిగుట్టలో వింత దృశ్యం

**- ట్రాఫిక్ పోలీసులుగా విధులు నిర్వర్తిస్తున్న ఆర్టీసీ కండక్టర్!**

**- పోలీసులకు సమాంతరంగా బాధ్యతలు!**

**- ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో కండక్టర్ సాహసం**

**- నిబంధనల ఉల్లంఘనపై హెచ్చరికలు**

**- ప్రమాదకరంగా వెళ్తున్న వాహనాలకు అడ్డుకట్ట**

**- పోలీసులు చేయాల్సిన పని.. కండక్టర్ భుజాలపై!**

**- ట్రాఫిక్ రద్దీకి కండక్టర్ చొరవే దిక్కు**

**- చౌరస్తాలో ట్రాఫిక్ సిబ్బంది గైర్హాజరీపై విమర్శలు**

జగద్గిరిగుట్ట, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): జగద్గిరిగుట్ట ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఓ ఆర్టీసీ కండక్టర్ చొరవ చూపిన ఘటన స్థానికుల దృష్టిని ఆకర్షించింది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు అందుబాటులో లేని సమయంలో.. తన విధులను పక్కనపెట్టి కండక్టర్ స్వయంగా రోడ్డుపైకి వచ్చి వాహనాల రాకపోకలను సర్దుబాటు చేయడానికి ప్రయత్నించిన దృశ్యాలు చర్చనీయాంశంగా మారాయి.

**రద్దీతో సతమతం..**

జగద్గిరిగుట్ట పోలీస్ అవుట్‌పోస్ట్ సమీపంలోని ప్రధాన చౌరస్తాలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. ఈ సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధిత సిబ్బంది కనిపించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో రహదారిపై పరిస్థితిని గమనించిన ఆర్టీసీ బస్సు కండక్టర్ వెంటనే స్పందించారు.

**క్యాష్ బ్యాగ్ చేతిలోనే.. రోడ్డుపైకి!**

చేతిలో క్యాష్ బ్యాగ్ ఉన్నప్పటికీ కండక్టర్ రోడ్డుపైకి వెళ్లి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు ప్రయత్నించారు. ముఖ్యంగా వేగంగా, ప్రమాదకరంగా వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. కొద్దిసేపు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామిగా మారిన కండక్టర్ చొరవను అక్కడున్న ప్రయాణికులు, స్థానికులు అభినందించారు.

**చొరవకు ప్రశంసలు.. అధికారుల తీరుపై ప్రశ్నలు**




ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో కండక్టర్ చూపిన చొరవను పలువురు ప్రశంసించారు. అయితే, ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే సమయంలో సంబంధిత సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేకంగా బాధ్యతలు నిర్వర్తించే సిబ్బంది ఉండాల్సిన ప్రాంతంలో ఆర్టీసీ ఉద్యోగి పరిస్థితిని చక్కదిద్దేందుకు ముందుకు రావాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందని వారు ప్రశ్నిస్తున్నారు.

**శాశ్వత పరిష్కారం కావాలి**

జగద్గిరిగుట్ట ప్రాంతంలో రోజురోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టి వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

# శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో గాయత్రి పూజలు



అచ్చంపేట ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : 46 వ నూలు పూర్ణిమ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ఉదయం గాయత్రి ధారణ చేశారు. అదేవిధంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కండేయ ఆలయంలో పూజలు నిర్వహించారు తర్వాత జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ సంవత్సరం లో జరిగిన అభివృద్ధి గురించి తెలియజేశారు. పద్మశాలి కుల బాంధవులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, ప్రధాన కార్యదర్శి పులిజాల రమేష్ , కోశాధికారి దాసు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు పులిజాల యాదగిరి మ్యాకల సత్యనారాయణ, శివాలయ కమిటి అధ్యక్షులు వనం పర్వతాలు, మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, గుర్రం హైమావతి, గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్, పులిజాల భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి కె కన్స్ట్రక్షన్ కంపెనీ అభద్రతతో కార్మికుడి దుర్మరణం

**- 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి**

**-ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**






కొడంగల్, ఆగష్టు 28(విజన్ ఆంధ్ర ):కొడంగల్ మండల కేంద్రంలో పలు పనులు నిర్వహిస్తున్న ఎస్ వి కె కన్స్ట్రక్షన్ కంపెనీలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన కార్మికుడు నరసింహ గౌడ్ పై ఇనుప రాడ్లు పడి నిన్న గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయాన్ని బయటకు రాకుండా కంపెనీ యాజమాన్యం తొక్కిపెట్టే ప్రయత్నం చేయడం దారుణమని, ఈ విషయం తెలుసుకున్న వెంటనే నేడు ప్రజా సంఘాల నాయకులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్, యు, రమేష్ బాబు,గంటి సురేష్ కుమార్ లు కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ఎస్ వి కె కన్స్ట్రక్షన్ కంపెనీ పూర్తి నిర్లక్ష్యమే ఈ మరణానికి కారణం అని బాధిత కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. అలాగే చనిపోయిన నరసింహ గౌడ్ కుమారుల పై చదువుల బాధ్యతను కంపెనీయే తీసుకోవాలి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలిని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. జరిగిన సంఘటన పై బాధిత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొన్నా పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక వేగవంతం చేయాలి

**- అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందేలా చర్యలు చేపట్టాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



మేడిపల్లి / భీమారం, ఆగస్టు 28 ( విజన్ ఆంధ్ర ) : మేడిపల్లి, భీమారం మండలాల ఎంపీడీవోలతో వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆది శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల రెండో దశ ఎంపిక ప్రక్రియపై,16వ ఆర్థిక సంఘం నిధులపై సమీక్ష సమీక్షించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి దశలో వేములవాడ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరయ్యాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. రెండో దశలో మరో 2,000 ఇళ్లు మంజూరయ్యాయని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సమావేశంలో 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు తదితర అంశాలపై ఎంపీడీవోలతో చర్చించారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగించి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# విద్యుత్ పోరాట అమరవీరులకు ఘన నివాళి

**- నెత్తుటి గాయానికి 26 ఏళ్లు.. వారి త్యాగంతోనే విద్యుత్ రంగం ప్రభుత్వ ఆధీనంలో ఉంది**

**- విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మళ్లీ ఉద్యమించాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం**




కుత్బుల్లాపూర్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): విద్యుత్ ఛార్జీల పెంపు, విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామిలకు సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఐడీపీఎల్ చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి వారి త్యాగాలను స్మరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం, మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడారు.

**విద్యుత్ ఉద్యమానికి 26 ఏళ్లు**

ప్రపంచబ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరిగాయని పి.సత్యం అన్నారు. అప్పట్లో ఏపీఎస్ఈబీని మూడు సంస్థలుగా విభజించి, నాలుగేళ్లపాటు ఏటా 15 శాతం చొప్పున విద్యుత్ ఛార్జీలు పెంచే విధంగా ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 2000లో తొలి విడత విద్యుత్ ఛార్జీల పెంపు జరిగిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభమైందని తెలిపారు. బిజిలీ బంద్ సందర్భంగా ప్రజలు రాత్రివేళ గంటపాటు విద్యుత్ దీపాలు ఆర్పివేసి నిరసన తెలిపారని గుర్తుచేశారు. ప్రజా బ్యాలెట్‌లో లక్షలాది మంది పాల్గొని, 99 శాతం మంది విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకించారని తెలిపారు. మంత్రుల ఘెరావ్‌లు, అధికార పార్టీ ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి వంటి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు.

**బషీర్‌బాగ్ ఘటనలో ముగ్గురు అమరులు**

ఉద్యమం పరాకాష్టకు చేరిన సమయంలో 2000 ఆగస్టు 28న తొమ్మిది వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చాయని పి.సత్యం తెలిపారు. బషీర్‌బాగ్ వద్ద పోలీసులు ప్రదర్శనను అడ్డుకున్న సమయంలో చోటుచేసుకున్న కాల్పుల్లో వందలాది మంది గాయపడ్డారని, రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. వారి త్యాగం వృథా కాలేదని అన్నారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలిచిపోవడానికి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు కొనసాగడానికి ఆనాటి ఉద్యమం, అమరవీరుల త్యాగం ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాల కాలనీలకు విద్యుత్, మంచినీటి సరఫరా వంటి సేవలకు లభిస్తున్న రాయితీలకు ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల ఉనికి కీలకమని అన్నారు.

**విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకు అప్పగించొద్దు**

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తోందని సీపీఎం నాయకులు ఆరోపించారు. వ్యవసాయ విద్యుత్ వినియోగం, మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను రైతులు, రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. విద్యుత్ సంస్కరణలను అమలు చేసే రాష్ట్రాలకు రుణాల విషయంలో ప్రోత్సాహకాలు కల్పించే విధానం ద్వారా రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా 11 రాష్ట్ర ప్రభుత్వాలు, 500కుపైగా రైతు సంఘాలు విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకించాయని వారు పేర్కొన్నారు. విద్యుత్ రంగం పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళితే సామాన్య ప్రజలు, రైతులపై తీవ్ర భారం పడే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలని పి.సత్యం, కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు లింగస్వామి, శంకర్, కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు బి.సత్యం, టీవీఎస్ రమణ, విజయ, జాన్సీ, శ్రీశైలం, భాష, ఆది నాగరాజు, గోపాల్‌రెడ్డి, మధు, కృష్ణ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కకు రాఖీ కట్టిన చిన్నారి అక్షయ..

**- నేటి సమాజంలో మానవత్వానికి మధురమైన సందేశం**

**- అన్నాచెల్లెళ్ల అనుబంధమే కాదు.. రక్షించే ప్రతి జీవికి రాఖీ**

**- సబ్బితం బాలిక వినూత్న ఆలోచన**





పెద్దపల్లి, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): రాఖీ పౌర్ణమి అంటే కేవలం అన్నాచెల్లెళ్ల అనుబంధానికి సంబంధించిన పండుగ మాత్రమే కాదు.. ప్రేమకు, ఆప్యాయతకు, నమ్మకానికి, రక్షణకు ప్రతీక. అలాంటి పవిత్రమైన పండుగ రోజున పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన చిన్నారి ఊదరి అక్షయ చేసిన ఓ చిన్న పని ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మన ఇంటిని కాపాడుతూ, కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తూ, విశ్వాసానికి ప్రతిరూపంగా నిలిచే తన పెంపుడు కుక్కకు రాఖీ కట్టి మూగజీవులపై తనకున్న ప్రేమను చాటుకుంది.

**శ్రీకృష్ణుడు--ద్రౌపది అనుబంధాన్ని గుర్తుచేస్తూ..**

పురాణ కథనాల్లో శ్రీకృష్ణుడు-ద్రౌపది మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధం రక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. ద్రౌపదికి ఆపద వచ్చినప్పుడు శ్రీకృష్ణుడు ఆమెకు అండగా నిలిచిన కథను తరతరాలుగా భారతీయులు గుర్తుచేసుకుంటూ వస్తున్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఈ ప్రేమ, రక్షణ, ఆత్మీయత భావన మరింత బలంగా మనకు గుర్తుకొస్తుంది. అందుకే రాఖీ అంటే కేవలం చేతికి కట్టే దారం కాదు.. "నీవు నాకు ప్రియమైనవాడివి.. నీకు నేను అండగా ఉంటాను" అనే ఆత్మీయ హామీ. ఇదే భావనను అక్షయ తన పెంపుడు కుక్కకు రాఖీ కట్టడం ద్వారా మరో కోణంలో సమాజానికి చాటిచెప్పింది.

**మూగజీవులూ మన కుటుంబంలో భాగమే..**

మనిషి తన ఇంట్లో పెంచుకునే జంతువులు కేవలం పెంపుడు జంతువులు కావు.. అవి కూడా కుటుంబంలో ఒక భాగమే. ప్రేమిస్తే ప్రేమను తిరిగి అందిస్తాయి. ఆప్యాయత చూపితే ఆప్యాయతతో స్పందిస్తాయి. మనకు ప్రమాదం వచ్చినప్పుడు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రక్షించేందుకు ముందుకు వచ్చే విశ్వాసం వాటిది. అలాంటి విశ్వాసానికి ప్రతీకగా నిలిచే తన పెంపుడు కుక్కకు అక్షయ రాఖీ కట్టడం అందరినీ ఆకట్టుకుంది. "మూగజీవులను ప్రేమించండి.. వాటిని ఆదరించండి.. వాటి పట్ల దయతో వ్యవహరించండి" అనే సందేశాన్ని ఈ సందర్భంగా అక్షయ అందించింది.

**బంధాలు బలహీనపడుతున్న వేళ.. ఓ చిన్నారి గొప్ప సందేశం**

నేటి ఆధునిక సమాజంలో మానవ సంబంధాలు, కుటుంబ అనుబంధాలకు విలువ తగ్గుతున్నాయనే ఆవేదన వ్యక్తమవుతున్న సమయంలో.. ఓ చిన్నారి మూగజీవిని కూడా కుటుంబ సభ్యుడిగా భావించి రాఖీ కట్టడం అందరినీ ఆలోచింపజేసింది. అన్నదమ్ములు, అక్కాచెల్లెళు ,, వదిన--మరదళ్ల మధ్య ఏర్పడే చిన్నచిన్న మనస్పర్థలను మరచిపోయి, రాఖీ పండుగ రోజున ప్రేమతో ఒక్కటవ్వడం ఈ పండుగ గొప్పతనం. అదే ప్రేమను మన చుట్టూ ఉన్న ప్రతి జీవిపై చూపించాలనే సందేశాన్ని అక్షయ తన చర్య ద్వారా ఇచ్చింది.

**చెట్లకూ రాఖీలు.. ప్రకృతికి రక్షణ కవచం**

రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లాలో పలుచోట్ల ప్రజలు వృక్షాలకు రాఖీలు కట్టి ప్రకృతి పరిరక్షణకు ప్రతిజ్ఞ చేస్తున్నారు. మనకు నీడను, గాలిని, జీవనాధారాన్ని అందించే చెట్లను కాపాడుకోవడం కూడా మన బాధ్యతేనని ఈ కార్యక్రమాలు చాటుతున్నాయి. అంటే రాఖీ బంధం మనుషుల మధ్యే కాదు.. ప్రకృతితో మనిషికి ఉన్న బంధాన్ని కూడా గుర్తుచేసే పవిత్రమైన పండుగగా నిలుస్తోంది.

**సరిహద్దుల్లో ఉన్న సైనికులకు రాఖీ శుభాకాంక్షలు**

దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ కుటుంబాలకు దూరంగా ఉన్న భారత సైనిక సోదరులకు ఈ రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణుల తరఫున, విజన్ ఆంధ్ర పత్రిక ద్వారా హృదయపూర్వక రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పలువురు పేర్కొన్నారు. తమ కుటుంబాలను, దేశ ప్రజలను కాపాడేందుకు పండుగ రోజున కూడా విధుల్లో ఉండే సైనికుల త్యాగానికి రాఖీ పండుగ సందర్భంగా దేశం మొత్తం సెల్యూట్ చేస్తోందని తెలిపారు.

**రాఖీ అంటే చరిత్ర.. రాఖీ అంటే బంధం.. రాఖీ అంటే బాధ్యత!**

రాఖీ పౌర్ణమి వెనుక తరతరాలుగా వస్తున్న అనుబంధాల చరిత్ర ఉంది. శ్రీకృష్ణుడు--ద్రౌపది ఆత్మీయతను గుర్తుచేసే రక్షణ భావన నుంచి నేటి అన్నాచెల్లెళ్ల అనుబంధం వరకు.. రాఖీ పండుగ మనిషికి ప్రేమ, విశ్వాసం, రక్షణ, బాధ్యతల విలువను గుర్తుచేస్తూనే ఉంది. సబ్బితం గ్రామానికి చెందిన చిన్నారి అక్షయ తన పెంపుడు కుక్కకు రాఖీ కట్టడం ద్వారా ఈ పండుగకు మరో అందమైన అర్థాన్ని జోడించింది. మనల్ని ప్రేమించే ప్రతి జీవిని మనం కూడా ప్రేమించాలి.. మనకు రక్షణగా నిలిచే ప్రతి జీవిని మనం ఆదరించాలి అనే గొప్ప సందేశాన్ని సమాజానికి అందించింది. చిన్నారి చేతికి కట్టుకున్న రాఖీ ఒక దారం కావచ్చు.. కానీ ఆ దారంలో దాగి ఉన్న సందేశం మాత్రం ఎంతో గొప్పది. ప్రేమ ఉన్న చోటే అనుబంధం.. అనుబంధం ఉన్న చోటే రక్షణ.. రక్షణ ఉన్న చోటే మానవత్వం అని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది. ఈ వినూత్నమైన రాఖీ వేడుకను చూసిన పలువురు గ్రామస్తులు, మేధావులు, నాయకులు అక్షయను అభినందిస్తూ.. "రాఖీ పండుగ గొప్పతనాన్ని ఓ చిన్నారి తన చేతలతో చెప్పింది" అని ప్రశంసించారు.

# పవిత్ర బంధం.. అమర అనురాగం!

**- మండల వ్యాప్తంగా మిన్నంటిన రక్షాబంధన్ సంబరాలు**

**- కులమతాల గీతలు దాటిన సోదరభావం**

**- అనారోగ్య బాధలు, దూరభారాలను గెలిచిన అక్కాచెల్లెళ్ల ప్రేమ**

**- గుండెల్ని పిండేసిన దృశ్యం: లోకాన లేని సోదరుడి చిత్రపటానికి రాఖీ కట్టిన తోబుట్టువు!**



(మండల కేంద్రం – ప్రతినిధి)
రక్తసంబంధాల తీపిని, గుండె గూటి ఆప్యాయతలను చాటుతూ మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు అత్యంత భావోద్వేగభరితంగా, ఘనంగా జరిగాయి. కులమతాల హద్దులు చెరిపేస్తూ, వయసుతో నిమిత్తం లేకుండా సాటి మనిషిపై సోదరభావాన్ని చాటిన ఈ పండుగ మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచింది. మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాలన్నీ అనుబంధాల వేదికలుగా మారాయి.

**కన్నీళ్లు పెట్టించిన అమర బంధం**

ఈ వేడుకల్లో అన్నింటికంటే మిన్నగా ఒక హృదయవిదారక దృశ్యం ప్రతి ఒక్కరి గుండెలను పిండేసింది, కళ్లను చెమర్చేలా చేసింది. కాలం చేసిన గాయానికి ఒక సోదరి చూపిన అనురాగం అద్దం పట్టింది. తన ప్రాణసమానుడైన సోదరుడు ఈ భూమిపై లేకపోయినా.. వారి మధ్య ఉన్న బంధం చావలేదని ఆ సోదరి నిరూపించింది. అన్న (తమ్ముడి) జ్ఞాపకాలే శ్వాసగా, అతని చిత్రపటానికి బొట్టు పెట్టి, కన్నీళ్ల పర్యంతమవుతూ రాఖీ కట్టిన దృశ్యం మానవతా కోణాన్ని ఆవిష్కరించింది. భౌతికంగా దూరమైనా, హృదయాల్లో తోబుట్టువుల అనురాగం శాశ్వతమని ఈ ఘటన సాక్ష్యంగా నిలిచింది.

**దూరభారాలు, అనారోగ్యాలను దాటిన ప్రేమ**

ప్రేమ ముందు వందల కిలోమీటర్ల దూరం చిన్నబోయింది. ఎక్కడో సుదూర ప్రాంతాలలో ఉంటున్న మహిళలు సైతం తమ సోదరుడి క్షేమాన్ని కాంక్షిస్తూ సుదీర్ఘ ప్రయాణాలు చేసి వచ్చి రాఖీలు కట్టి ఆప్యాయంగా హత్తుకున్నారు. వృద్ధాప్య భారంతో శరీరం సహకరించకపోయినా, చేతిలో కర్ర పట్టుకుని అడుగులు తడబడుతున్నా.. సోదరుడికి రక్ష కట్టాలనే తపనతో వెళ్లిన వృద్ధ నారీమణుల ప్రేమ అపూర్వంగా నిలిచింది. అటు అనారోగ్యం వల్ల రాలేని సోదరీమణుల ఇంటికి సోదరులే స్వయంగా వెళ్లి, వారి చేతుల మీదుగా రాఖీ కట్టించుకుని మురిసిపోయిన దృశ్యాలు ఆప్యాయతకు నిదర్శనంగా నిలిచాయి.

**అధికార విధుల్లోనూ అనురాగం**

స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శాంతిభద్రతల విధుల్లో ఉండే మహిళా పోలీసులు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావుకు రాఖీ కట్టి తమ సోదరభావాన్ని చాటుకున్నారు. అలాగే గ్రామాలలో సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి స్థానిక మహిళలు రాఖీలు కట్టి, నోరు తీపి చేసి పండుగ విశిష్టతను చాటారు. చిన్నారి ప్రాణాల నుండి ముసలి ముతక వరకు కులమతాలకు అతీతంగా జరుపుకున్న ఈ రక్షాబంధన్ వేడుకలు, సమాజంలో మనుషుల మధ్య ఉండాల్సిన పవిత్ర బంధాన్ని, ప్రేమను మరోసారి గుర్తుచేశాయని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు రాఖీ కట్టిన ఆలయ ఈవో

***రాఖీ పౌర్ణమి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో ఎల్. రమాదేవి***

***రాజన్న ఆశీస్సులతో వేములవాడ ఆలయ అభివృద్ధికి మరింత కృషి.. భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం***



వేములవాడ, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో): రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటే ఆత్మీయ ఘట్టం వేములవాడలో చోటుచేసుకుంది. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా రమాదేవి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆది శ్రీనివాస్ కూడా ఆమెకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు, సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

**- సీఎం నివాసంలో రక్షాబంధన్ వేడుకలు.. పాల్గొన్న మంత్రి సీతక్క**



బోడుప్పల్,ఆగస్ట్ 28(విజన్ ఆంధ్ర) : రక్షాబంధన్ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్ రాఖీ కట్టారు. హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్రవంతి కిషోర్‌గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు రక్షాబంధన్ ప్రతీక అని అన్నారు. సోదర సోదరీమణుల మధ్య అనుబంధం, ఆప్యాయతలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి రాఖీ కట్టిన బాలసదన్ బాలికలు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( విజన్ ఆంధ్ర ) : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ చాహత్ బాజ్ పాయి కి సుబేదారిలోని బాలసదన్ బాలికలు రాఖీ కట్టారు. రాఖీ పర్వదిన ప్రాముఖ్యతను జిల్లా కలెక్టర్ వివరిస్తూ అన్నా చెల్లెళు ,, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు, ఆప్యాయతకు అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని వివరించారు. బాల సదన్ బాలికలకు రక్షణగా నిలబడాలని తెలిపారు. ఈ వేడుకలలో బాలికలకు కలెక్టర్ రాఖీ కట్టారు. రక్షాబంధన్ రోజున తనకు రాఖీని కట్టిన బాలికలకు జిల్లా కలెక్టర్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖి పర్వదిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తో కలిసి వేడుకలు జరుపుకోవడం పట్ల బాలికలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, బాల సదన్ సూపరింటెండెంట్ కళ్యాణి, బాల సదన్ బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నకు రాఖీ.. ఆత్మీయతల వెల్లువ

**- మంద సంజీవరెడ్డికి రాఖీ కట్టిన సోదరి హైమావతిరెడ్డి**



బోడుప్పల్,అగస్ట్ 28(విజన్ ఆంధ్ర) : రక్షాబంధన్ సందర్భంగా బోడుప్పల్ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి ఘట్‌కేసర్ మాజీ జెడ్పీటీసీ మంద సంజీవరెడ్డికి ఆయన సోదరి హైమావతిరెడ్డి రాఖీ కట్టారు. బోడుప్పల్‌లోని ఆయన నివాసంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరి హైమావతిరెడ్డితో పాటు బ్రహ్మకుమారీస్ సోదరీమణులు సంజీవరెడ్డికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఈ పవిత్రమైన పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సోదరీమణుల ఆశీస్సులు, ఆప్యాయతలు ఎల్లప్పుడూ తనకు అండగా నిలవాలని కోరుకున్నారు.

# వినోద రంగంలో పెట్టుబడులకు సినీనౌ నాయకత్వం



హైదరాబాద్, ఆగస్ట్ 28 (విజన్ ఆంధ్ర) : వినోద రంగంలో పెట్టుబడులకు కొత్త సంస్థాగత విధానాన్ని రూపొందించే లక్ష్యంతో సినీనౌ తన 150 మిలియన్ డాలర్ల చలనచిత్ర పెట్టుబడి విభాగానికి నాయకత్వ, పాలనా నిర్మాణాన్ని ప్రకటించినట్లు సినీనౌ ఎండీ, చైర్మన్ రోహిత్ దాల్మియా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందీతో పాటు మరాఠీ, గుజరాతీ, పంజాబీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో బ్లాక్‌బస్టర్, ఇండీ చిత్రాల కోసం సహకారాలను ఆహ్వానిస్తోందని తెలిపారు. ప్రధాన సలహాదారు సిద్ధార్థ్ రాయ్ కపూర్ తోకలసి ఆయన మాట్లాడుతూ అరెళ్లలో 30కి పైగా చిత్రాల్లో పెట్టుబడులు పెట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. పెట్టుబడి కమిటీ, ఇండియా కౌన్సిల్, నాయకత్వ బృందంలో సమీర్ నాయర్, నేహా కౌల్, జైదీప్ సాహ్నీ, ఆశిష్ సింగ్, అభయ్ సిన్హా, సంజయ్ అర్జున్‌దాస్ వాధ్వా, డా.రెసుల్ పూకుట్టి, జితేంద్ర నాగ్‌పాల్, రేష్మ శెట్టి, సురేష్ మీనన్, యూసుఫ్ షేక్, రాధిక గోపాల్, రాహత్ బెరి చేరినట్లు చెప్పారు.

# జిల్లా ప్రజలకు రాఖీ పండగ శుభాకాంక్షలు

**- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 28,(విజన్ ఆంధ్ర); రాఖీ పండగ (రక్షాబంధన్) సందర్భంగా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళలకు రక్షణ, గౌరవం కల్పించాలనే బాధ్యతను ఈ పండుగ గుర్తుచేస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# చిట్టీల వ్యాపారి రిమాండ్.. రూ.5కోట్ల మేరకు కుచ్చు టోపీ..!



కాప్రా/ ఆగస్టు 28 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : చిట్టీల పేరుతో దాదాపు 25 మంది నుండి ఐదు కోట్ల రూపాయలు వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్న ఓ వ్యక్తిని జవహర్ నగర్ పోలీసులు కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం మౌలాలి హౌసింగ్ బోర్డ్ నివాసి నల్ల రమేష్ (62) ఆర్యవైశ్య సంఘం కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ చిట్టిల వ్యాపారం చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సాకేత్ లో నివసించే ఏ.వెంకటేశ్వర్లు అతని వద్ద పది లక్షల రూపాయల చిట్టి వేశాడు. దాదాపు 25 నెలలు క్రమం తప్పకుండా చీటీలు కట్టి, చిట్టి గడువు కూడా ముగియడంతో అతనికి రావాల్సిన రూ.20 లక్షలకు సంబంధించి చెక్కును ఇచ్చాడు. చిట్టిల వ్యాపారి నల్ల రమేష్ ఇచ్చిన సదరు చెక్కు బ్యాంకులో వేయగా బౌన్స్ అయింది. ఏళు ,, గడుస్తున్న అతనికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోవడంతో బాధితుడు వెంకటేశ్వర్లు గత జులై నెల 7వ తేదీన జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుల సంఖ్య పెరగడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కం 10వ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నల్ల రమేష్ ను హాజరు పరిచారు. ఈనెల 27న న్యాయమూర్తి నిందితుడు రమేష్ కు 14 రోజుల రిమాండ్ విధించడంతో పోలీసులు జైలుకు తరలించారు. నల్ల రమేష్ ప్రస్తుతం చర్లపల్లి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. అతనిపై మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు.

# బషీర్ బాగ్ నరమేధానికి 26 సంవత్సరాలు : - పి.సత్యం



కాప్రా/ ఆగష్టు 28(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీన జరిగిన బషీర్ బాగ్ నరమేధశీ విద్యుత్ పోరాటశీ జరిగి నేటితో 26 సంవత్సరాలు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి సత్యం కాప్రా సర్కిల్ కమిటీ కార్యదర్శి జి. శ్రీనివాసులు పూలమాలలు వేసి విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ 2000 ఆగస్టు 28వ తేదీన జరిగిన విద్యుత్ పోరాటం చంద్రబాబు ప్రపంచ బ్యాంకు విధానాల అమలులో భాగంగా జరిగిన నరమేధం ఇది అని అన్నారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణల అమలుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను ప్రయోగశాలగా చంద్రబాబు నాయుడు మార్చారని అన్నారు. దాదాపు 1100 కోట్ల విద్యుత్ బారాలను ప్రజల పైన వేసిన దానిని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఇతర వామపక్ష పార్టీలు,కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. చలో బషీర్బాగు పిలుపును ఇవ్వడం జరిగింది. ఆరోజు జరిగిన ర్యాలీ పై చంద్రబాబు ప్రభుత్వం జరిపిన పోలీసు కాలుపులలో సిపిఎం పార్టీ రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి ఇద్దరు పార్టీ కార్యకర్తలను కోల్పోయింది. ఈ కాల్పుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన బాలస్వామి కూడా మరణించారు. ఆరోజు జరిగిన ఈ పోరాటశీ ప్రపంచ చరిత్రలోనే మహోన్నతమైనదని అన్నారు.ఆ తర్వాత ఏ ప్రభుత్వం కూడా 12 సంవత్సరాల పాటు విద్యుత్ ఛార్జీలను పెంచడానికి సాహసం చేయలేదని అన్నారు. ఈనాడు కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం నూతన విద్యుత్ విధానం పేరుతో స్మార్ట్ మీటర్లను తీసుకొచ్చేదానికి కుట్రలు పన్నుతుందని అన్నారు. ఈ నూతన విద్యుత్ విధానాన్ని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అమలు చేసే దానికి ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. దీనివలన రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలు ఉచిత విద్యుత్తును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని,అదేవిధంగా రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తును కూడా కోల్పోయే ప్రమాదం తద్వారా విద్యుత్ బారాలు భరించే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటివరకు ఉమ్మడిగా ఉన్న విద్యుత్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తన చేతిలోకి తీసుకొని రాష్ట్రాలను ఒంటరిగా చేస్తూ రాష్ట్రాల పైన విద్యుత్ భారాలను అధికంగా మోపే దానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పద్ధతిలో వ్యవహరిస్తుందని దీనిని ఖండించాలని, రాబోయే కాలంలో ఈ విద్యుత్ విధానానికి వ్యతిరేకంగా మనం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉందని ఈ విధానాలను తిప్పి కొడితేనే ఆ విద్యుత్ అమరవీరులకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి. యాదగిరి రావు, శ్రీమన్నారాయణ,జెన్నీ,నాగరాజు, సోమయాచారి, జి వి రావు, ప్రభాకర్ , పి బి చారి, శివరామకృష్ణ, , ఆర్ఎస్సార్ ప్రసాద్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ మహమ్మారికి గుడ్డ సంచులతో చెక్!

**- పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**- ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి**

**- గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలి: జిల్లెల్ల చిన్నారెడ్డి**



బాచుపల్లి, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతున్న నేపథ్యంలో గుడ్డ సంచుల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షుడు, కేబినెట్ హోదా కలిగిన జిల్లెల్ల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మన జీవన విధానంలోనూ మార్పు తీసుకురావాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం గుడ్డ సంచుల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లెల్ల చిన్నారెడ్డి గుడ్డ సంచులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు.

**ఆరోగ్యం.. పర్యావరణం మన చేతుల్లోనే**

ప్లాస్టిక్ సంచుల వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఒక్కసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పునర్వినియోగించుకునే గుడ్డ సంచులను ఉపయోగించే అలవాటును ప్రజలు పెంపొందించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రభుత్వ చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

**ప్లాస్టిక్ వస్తువులపై నియంత్రణ అవసరం**

సీఎం ప్రవాసి ప్రజావాణి సమన్వయకర్త లయన్ బొజ్జ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని క్రమంగా నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ ఇస్తరాకులు, వ్యాక్స్‌తో తయారు చేసిన టీ కప్పులు, ప్లాస్టిక్ గ్లాసులు, టిఫిన్ కేంద్రాల నుంచి అందిస్తున్న ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని నిషేధించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమ సమన్వయకర్తలు లయన్ అన్నెం కోటిరెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ రామ్మోహన్, ధర్మారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో నేనున్నానంటూ ఆపన్నహస్తం!

**- మానవత్వమే తన బలంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ నేత సురగౌని నిర్మల నిరంజన్ గౌడ్**

**- క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న యువతికి రూ.20వేల ఆర్థిక సాయం**



కొల్లాపూర్, ఆగస్టు 28:(విజన్ ఆంధ్ర) ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమనే మాటను చేతల్లో చూపిస్తున్నారు కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సురగౌని నిర్మల నిరంజన్ గౌడ్ దంపతులు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి తాము ఉన్నామనే భరోసా కల్పిస్తూ, ఆపన్నహస్తం ,అందిస్తున్నారు. కొల్లాపూర్ మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన శ్వేత (27) కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు, కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఆమె కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న నిర్మల నిరంజన్ గౌడ్ దంపతులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లి శ్వేతను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచినందుకు బాధితురాలి కుటుంబ సభ్యులు వాళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి తనవంతు సాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని నిర్మల నిరంజన్ గౌడ్ దంపతులు పేర్కొన్నారు.ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, "మీకు మేమున్నాం.. ధైర్యంగా ఉండండి" అనే భరోసా కల్పించడం బాధిత కుటుంబానికి మరింత మనోధైర్యాన్ని ఇచ్చింది. దీంతో నిర్మల నిరంజన్ గౌడ్ దంపతుల సేవా దృక్పథంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

# నల్లబెల్లి ఎంపీడీఓగా పింగిలి రమణారెడ్డి



నల్లబెల్లి: ఆగస్టు 28, విజన్ ఆంధ్ర: నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా పింగిలి రమణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ)గా సేవలందించిన ఆయన, ఇటీవల పదోన్నతిపై ఇక్కడకు బదిలీపై వచ్చారు. సచివాలయ స్థాయి పరిపాలనా అనుభవంతో మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తానని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నూతన ఎంపీడీఓకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు..

**- కలెక్టర్ రాజర్షిషాకు రాఖీలు కట్టిన మహిళలు, అధికారులు**



ఆదిలాబాద్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పండుగ సందర్భంగా కలెక్టరేట్, క్యాంపు కార్యాలయం, రిమ్స్ తదితర ప్రాంతాల్లో పండుగ వాతావరణం సంతరించుకుని సందడి నెలకొంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా అధికారులు, విద్యార్థినులు, రిమ్స్ వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో విచ్చేసి కలెక్టర్ రాజర్షిషాకు రాఖీలు కట్టి తమ ఆప్యాయతానురాగాలను చాటుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల భద్రత, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా భరోసానిచ్చారు. మహిళలు అన్ని రంగాల్లోనూ మరింతగా రాణించేలా జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన రక్షణ, సహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, ఏడీ ప్రభాకర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, అలాగే మహిళా అధికారులు మాధవి, మిల్కా, సునీత కుమారి, సోనియా, డా. సాధన, డా. సుమలత, శ్రీలత తదితర అధికారులు, విద్యార్థినులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పవిత్ర సోదర బంధానికి ప్రతీక 'రాఖీ'



మల్కాజిగిరి, ఆగస్ట్ 28,(విజన్ ఆంధ్ర): ఆప్యాయతలకు, అనురాగాలకు ప్రతీకైన రక్షాబంధన్ వేడుకను శుక్రవారం మల్కాజిగిరి, నేరేడ్ మేట్ లలో ఘనంగా జరుపుకున్నారు. నిస్వార్థ ప్రేమకు, రక్షణకు ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగ పురస్కరించుకుని అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతను మరింత బలోపేతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అక్కా, చెల్లెళు ,,.. తమ అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఆనందంగా పండుగ జరుపుకున్నారు.

# నేపాల్ వరద బాధితులకు ఆర్థిక సహాయం

కాప్రా/ఆగష్టు 28 ఆగస్టు ( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : నేపాల్‌లో



సంభవించిన తీవ్ర వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు లయన్స్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా యు.ఎస్.2,00,000 (రెండు లక్షల అమెరికన్ డాలర్లు) ప్రారంభ అత్యవసర సహాయాన్ని అందించింది. ఈ తక్షణ సహాయం -- అవసరం ఉన్న చోట లయన్ ఉంటాడు" అనే నిజమైన లయనిజం స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోంది. లయన్ అశోక్ కుమార్ స్వైన్, పి. ఎం. జె. ఎఫ్, డిస్ట్రిక్ట్ గవర్నర్, డిస్ట్రిక్ట్ 320-ఎ, నేపాల్‌లో సంభవించిన తీవ్ర వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విపత్కర సమయంలో వరద బాధిత కుటుంబాలు మరియు ప్రజలకు తన సంఘీభావాన్ని ప్రకటించారు. అలాగే బాధితులకు తక్షణ మానవతా సహాయం అందించిన లయన్స్ ఇంటర్నేషనల్ కు తన హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

# చేతికి రాఖీ..గుండెల్లో అనురాగం

**- తమ్ముడు అనురాగం.. అక్కకి మమకారం..!**

**- అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్**



నారాయణపేట , ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : తమ్ముడు వస్తున్నాడంటే సంబురం.. చెల్లి అడుగు పెడితే వేడుక.. చేతినిండా రాఖీలు, నోటినిండా మిఠాయిలు, గుండెనిండా అనురాగం.. దోసిళ్లనిండా కానుకలు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకుని దూర ప్రాంతాల్లో ఉన్న సోదరీమణులు సైతం తమ సోదరుల వద్దకు చేరుకుని రాఖీల కట్టేందుకు తరలివచ్చారు. రాఖీ పండుగ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానుబంధాలకు ప్రతీకగా నిలుస్తోంది. శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు తమ సోదరుల నుదుట తిలకం దిద్ది, చేతికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. శుక్రవారం నారాయణపేట పట్టణంలోని మూడవ వార్డ్ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ తమ్ముడికి రాఖీ కట్టి మిఠాయి తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధన్ అంటేనే అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ఆప్యాయతకు ప్రతిరూపమని తెలిపారు.

# పింఛన్ల కొరకు దరఖాస్తుల చివరి తేదీ ఆగస్టు 31




సిద్దిపేట జిల్లా ప్రతినిధి ప్రతినిధి 28 ఆగస్టు (విజన్ ఆంధ్ర) : చేయూత పథకం కింద కొత్త సామాజిక భద్రతా పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 31వ తేదీ చివరి తేదీ అని అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ కె.హైమావతి జిల్లాప్రజలకుతెలిపారు.శుక్రవారంసమీకృతజిల్లాకార్యాలయసముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ వారు జారీ చేసిన చేయూత సామాజిక భద్రత కొత్త పెన్షన్లు మంజూరు-2026 సంబంధించి గోడపత్రికను జిల్లాకలెక్టర్ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత/చేనేత కార్మికులు, రక్తసంబంధితదివ్యాంగులు, ఫైలేరియా వ్యాధి ద్వారా బాధపడేవారికి చేయూత అందించడం కోసం కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారిక వెబ్సైట్ లో దరఖాస్తు స్వీకరణ గడువు చివరి తేదీ ఆగస్టు 31 ముగుస్తుందని తెలిపారు. ఆన్లైన్ లో అప్లై చేసుకున్న దరఖాస్తులను గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా ఎంపీడీవో కార్యాలయంలో , పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు, మున్సిపల్ కమిషనర్కార్యాలయంలో అందించాలని తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో ఇంచార్జీ డిఆర్డిఓ రమేష్, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్ తదితరులు ఉన్నారు.

# మంత్రి ఇలాకాలోనే మహిళలకు రక్షణ కరువు!..

**- ఇసుక దోపిడి మీద ఉన్న ధ్యాస ప్రజల రక్షణపై లేదా?..**

**- మక్తల్ పట్టణంలో మహిళపై అత్యాచారశీ అత్యంత దారుణం!.**

**- నిందితులను కఠినంగా శిక్షించాలి.**

**- (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్.**



నారాయణపేట, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్న రైజింగ్ తెలంగాణ లో మహిళలకు రక్షణ కరువైందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు.శుక్రవారం మరికల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలో మహిళపై జరిగిన సామూహిక అత్యాచారశీ అత్యంత దారుణమన్నారు.మంత్రి ఇలాకాలో మహిళలకు రక్షణ ఏ విధంగా ఉన్నదో తాజా ఘటనే నిదర్శనమన్నారు.మక్తల్ వ్యాప్తంగా ఇసుక దోపిడి మీద ఉన్న ధ్యాస ప్రజల రక్షణపై లేకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు మత్తు,గంజాయి బ్యాచ్ అత్యంత దారుణాలకు, అత్యాచారాలకు పాల్పడుతుంటే హోమ్ మంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఊకదంపుడు మాటలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు.రాష్ట్రంలో ఉన్న యాచకులకు ప్రభుత్వ పరంగా రక్షణ కల్పించాలని,నిందితులను కఠినశీగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.నిందితులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

**- తమ్ముళ్లకు రాఖీ కట్టిన డాక్టర్ సరితా యాదవ్**



బోడుప్పల్,ఆగస్ట్ 28(విజన్ ఆంధ్ర): అన్నా చెల్లెళ్ల,అక్కా తమ్ముళ్ల ఆత్మీయ అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా బోడుప్పల్ లొని తన నివాసంలో ఆయన సోదరి డాక్టర్ సరితా యాదవ్ తమ్ముళ్లు అజయ్ యాదవ్,శ్రవణ్ యాదవ్ లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పరస్పరం రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమ, ఆప్యాయతలు, అనురాగాలకు రాఖీ పౌర్ణమి నిలువెత్తు నిదర్శనమని వారు పేర్కొన్నారు.రాఖీ పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలను మరింత బలోపేతం చేస్తుందని, సోదర సోదరీమణులు పరస్పరం ఆత్మీయతను పంచుకుంటూ వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సరితా యాదవ్ కుటుంబ సభ్యులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# బంగారం మైనింగ్‌లో హట్టి-సింగరేణి జోడీ!

**- దేశీయ బంగారం ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించాలి**

**- సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిశానిర్దేశం**



కొత్తగూడెం బ్యూరో ఆగస్టు 29(విజన్ ఆంధ్ర)
బంగారం మైనింగ్‌లో విశేష అనుభవం కలిగిన కర్ణాటక ప్రభుత్వ రంగ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసే అవకాశాలను అన్వేషించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో చేపట్టే బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధి ప్రాజెక్టుల్లో ఇరు ప్రభుత్వ రంగ సంస్థలు జాయింట్ వెంచర్‌గా కలిసి పనిచేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కర్ణాటకలోని గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూరు జిల్లాలోని హట్టి, యూటీ బంగారు గనులను భట్టి విక్రమార్క సందర్శించారు. బంగారు ఖనిజం అన్వేషణ, తవ్వకం నుంచి ప్రాసెసింగ్, శుద్ధ బంగారం తయారీ వరకు కొనసాగుతున్న ప్రక్రియలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. గనుల నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

**రెండు సంస్థల నైపుణ్యాల సమన్వయం**

హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకం, ప్రాజెక్టుల నిర్వహణలో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి గోల్డ్ మైన్స్ అనుభవంతో సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. బంగారం అన్వేషణ, తవ్వకం, ఖనిజం వెలికితీత, ప్రాసెసింగ్, శుద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ వంటి అంశాల్లో ఇరు సంస్థలు సంయుక్తంగా పనిచేసేలా కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులకు సూచించారు.

**ఆర్థిక భద్రతలో బంగారానికి కీలక స్థానం**

దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయ పద్ధతుల్లో అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలని అన్నారు. బంగారం దిగుమతులపై దేశం ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హట్టి-- సింగరేణి భాగస్వామ్యం ద్వారా బంగారం ఉత్పత్తిని పెంచడంతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం, దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం సాధ్యమవుతుందని భట్టి విక్రమార్క అన్నారు.

**ఉత్పత్తి నుంచి శుద్ధి వరకు పరిశీలన**

హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు ఆయనకు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. అనంతరం యూటీ ఓపెన్‌కాస్ట్ గోల్డ్ మైన్ వ్యూ పాయింట్ వద్దకు చేరుకున్న భట్టి విక్రమార్క బంగారు ఖనిజం కలిగిన ముడి మట్టిని వెలికితీసే ప్రక్రియను పరిశీలించారు. గని ఎంత లోతు నుంచి ఖనిజాన్ని వెలికితీస్తున్నారు, ఏ ప్రాంతాల్లో బంగారు నిక్షేపాలను గుర్తించారు అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారు గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణలో వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూటీ గని ప్రాంగణంలో మొక్కను నాటారు.

**భూగర్భ గనిలో భద్రతపై ఆరా**

తదుపరి యూటీ భూగర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను భట్టి విక్రమార్క పరిశీలించారు. భూగర్భంలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుండ, యెమ్మూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ విద్యతోనే పేదరికాన్ని జయించొచ్చు

**-ప్రముఖ సినీ నిర్మాత, సామాజికవేత్త, లయన్ బి శ్రీనివాస్ రెడ్డి**

**-ప్రముఖ సామాజికవేత్త లయన్ కవిత హీరానందాని స్పష్టీకరణ**

**-నాగోల్ సాయినగర్ గుడిసెలోని నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**





ఎల్బీనగర్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): నేటి పోటీ ప్రపంచంలో విద్యను మించిన సంపద లేదని, నేటి యువతరం స్వశక్తితో పాటు భారతీయ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయికి చాటి చెప్పడానికి విద్య ఎంతో సులభమైన మార్గమని ప్రముఖ సినీ నిర్మాత, సామాజికవేత్త, లయన్ బి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ సాయినగర్ గుడిసెల్లో నివాసం ఉంటున్నటువంటి నిరుపేద విద్యార్థులకు ప్రముఖ సామాజికవేత్త లయన్ కవిత హీరానందాని, ప్రముఖ సినీ రచయిత బి వెంకటరమణతో కలిసి విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డురాదని, క్రమశిక్షణ గల విద్యను నేర్చుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని వారు ఆకాంక్షించారు. పాఠశాల విద్య ఎంతో కీలకమని, విద్యతోపాటు విద్యార్థులకు అనుకోగా ఉన్నటువంటి క్రీడారంగంలో కూడా విద్యార్థులు రాణించాలని వారు విద్యార్థులకు సూచించారు. పేద విద్యార్థులను ఆదుకోవడానికి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి తాము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న వితరణ..!






కాప్రా/ఆగష్టు 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : నాచారం సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్.బి.కాలనీ 19వ డివిజన్ మంగాపురం కాలనీలో నెలకొన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి కల్యాణ మహోత్సవం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ శ్రీనివాస స్వచ్ఛంద అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సమ్మని మురళీ చారి మాట్లాడుతూ మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈరోజు శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం శ్రీ శ్రీనివాస స్వచ్ఛంద అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. శ్రీ శ్రీనివాస స్వచ్ఛంద అన్నదాన సేవా సమితి 2016 లో 61 మంది సభ్యులతో ప్రారంభమైనది. ప్రతినెల శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు శ్రీవారి కల్యాణ మహోత్సవం అనంతరం అనంతరం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతీ సంవత్సరం జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో వైకుంఠ ఏకాదశి, తొలి ఏకాదశి,అలాగే పర్వదినాలలో చురుకుగా సేవలందించడం జరుగుతుందని అలాగే ఆలయ అభివృద్ధి కొరకు విరాళాలు కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

**- నోటీసుల జారీ ప్రక్రియను పరిశీలించిన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్**

**- విచారణలకు హాజరయ్యే వారి వివరాలను పక్కాగా నమోదు చేయాలని బీఎల్ఓలకు సూచన**

**- పోలింగ్ కేంద్రాల్లో సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశం**



గాజులరామారం, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ శాసనసభ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్, ఎన్నికల నమోదు అధికారి పింకేష్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నోటీసుల జారీ ప్రక్రియను ఆయన సమీక్షించారు. నోటీసులు జారీ చేసిన అనంతరం చేపట్టాల్సిన విచారణల నిర్వహణ తీరును సంబంధిత బూత్ స్థాయి అధికారులతో చర్చించారు. విచారణకు హాజరయ్యే వ్యక్తుల వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల మేరకు నిర్వహించాలని, అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించినట్లు అధికారులు తెలిపారు. అలాగే నోటీసులు, విచారణలు, సంబంధిత వివరాల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో గాజులరామారం సర్కిల్ ఎన్నికల నమోదు సహాయ అధికారి, ఉప కమిషనర్ యు. వెంకట్ రాములు, సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భారతీయ రక్షణ వ్యవస్థలో సైనిక సేవలు స్ఫూర్తిదాయకం

***-హైదరాబాద్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ బి శ్రీనివాస్ రెడ్డి, లయన్ కవిత హీరానందాని***






హైదరాబాద్ సిటీ బ్యూరో, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): భారతీయ రక్షణ వ్యవస్థలో సైనికుల సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని హైదరాబాద్ లయన్స్ క్లబ్ (బంజారా పెర్ల్స్) ప్రతినిధులు లయన్ బి శ్రీనివాస్ రెడ్డి, లయన్ కవిత హీరానందానిలు పేర్కొన్నారు. రక్షాబంధన్ పండుగ పురస్కరించుకొని హైదరాబాద్ సీఆర్పీఎఫ్ క్యాంపులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వారు ఇరువురు ప్రతినిధులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై సైనికులకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మీయులకు అనుబంధానికి ప్రతీకగా భారతీయ సాంప్రదాయంలో రాఖీ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ముఖ్యంగా భారతీయ సమస్త ప్రయాణికం సైనికుల రక్షణ వలయంలో జీవనం సాగిస్తున్న క్రమంలో సైనికుల సేవలను గుర్తించి సాంప్రదాయ బద్ధమైన రక్షాబంధన్ లో సైనికులకు రాఖీ కట్టడం తమకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టీ శ్రీలత, అమ్మానాన్న వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సిఆర్పిఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 28,(విజన్ ఆంధ్ర); పెండింగ్‌లో ఉన్న భూసమస్యల దరఖాస్తులను ప్రాధాన్యత ప్రాతిపదికన వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి తహసీల్దార్లతో పెండింగ్ భూసమస్యల దరఖాస్తుల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి విచారణను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుదారుల వినతులను నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. తగిన ఆధారాలు లేని దరఖాస్తులను తిరస్కరించే సమయంలో అందుకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూసమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, రెవెన్యూ, సర్వే బృందాలు సమన్వయంతో పనిచేసి భూవివాదాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# రీ-సర్వేను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో): జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు (GPOs) గ్రామాల రీ-సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీ--సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి, భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ-సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రీ-సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, భూ యజమానులు, పట్టాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, శ్మశానవాటికలు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు, పాత గ్రామ పటాలు, సేత్వార్, టిప్పన్, ఖాస్రా పహాణి, ప్రస్తుత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. పాత సర్వే నంబర్లు, కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్,



ఫీల్డ్ రిజిస్టర్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్, గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు. భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినప్పుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి, రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు, స్థానిక సమాచారం అందించాలని సూచించారు. గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని, తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు. రీ-సర్వే అనేది కేవలం భూములను కొలిచే కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన, శాశ్వతమైన మరియు విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో రీ-సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత, మ్యాపుల తయారీ, రికార్డుల పరిశీలన, ఫారాలు--రిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం, తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బి.ఎస్. లత అడిషనల్ కలెక్టర్ (రె) , ఫారెస్ట్ , ఆర్ & బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ జిల్లా అధికారులు , రెవెన్యూ మరియు సర్వే–ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌కేర్ లీడర్‌షిప్‌పై రౌండ్‌టేబుల్ సమావేశం



హైదరాబాద్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : మెడిరెస్ట్–సీపీహెచ్ఓ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన హెల్త్‌కేర్ లీడర్‌షిప్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏఐ ఆధారిత న్యూట్రిషన్, వ్యక్తిగతీకరించిన మీల్ ప్లానింగ్, థెరప్యూటిక్ డైట్స్, ఫుడ్ సేఫ్టీ, పేషెంట్ ఎక్స్‌పీరియన్స్‌పై చర్చించినట్లు సీపీహెచ్ఓ సెక్రటరీ జనరల్ డాక్టర్ సంజీవ్ కె.సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 50 మందికి పైగా హాస్పిటల్ సీఈఓలు, సీఓఓలు, వైద్యులు, డైటీషియన్లు, నిపుణులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కాంపస్ గ్రూప్ ఇండియా ఎం.డీ.రాహుల్ షిండే, సీపీహెచ్ఓ అధ్యక్షుడు డాక్టర్ లల్లు జోసెఫ్ వ్యక్తిగత పోషకాహారం, పేషెంట్ సెంటర్డ్ కేర్ ప్రాధాన్యతను వివరించినట్లు చెప్పారు. మెడిరెస్ట్ 25కి పైగా ఆసుపత్రుల్లో ఏడాదికి 10 మిలియన్లకు పైగా భోజనాలను అందిస్తూ, పేషెంట్ మీల్ ప్లానర్ టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## ఆగస్టు 31న జోగులాంబ రైల్వే స్టేషన్ పరిశీలించనున్న మంత్రి

**- కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



అలంపూర్ ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) : కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అలంపూర్ పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈనెల 31న కేంద్ర మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం కలెక్టర్ అలంపూర్ లో ఏర్పాట్లు పరిశీలించారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. అమృత్ భారత్ స్టేషన్స్ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి పరిశీలించడం జరుగుతుందన్నారు. స్టేషన్లో ప్రయాణికులు వేచి ఉండు హాల్ ను, టికెట్ కౌంటర్, ఇతర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. జోగులాంబ స్టేషన్ అభివృద్ధి పనులను, ఈ స్టేషన్ మీదుగా రైళ్ల రాకపోకల వివరాలను అసిస్టెంట్ రైల్వే డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. డబ్లింగ్ పనులకు అవసరమైన భూ సేకరణ జిల్లా పరిధిలో పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అలంపూర్ పట్టణంలోని హరిత హోటల్ సందర్శించిన కలెక్టర్ అక్కడికి మంత్రి వస్తున్నందున అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ అలంపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి 22 ఏ కింద వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను సేకరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ, ఇతర ఓటర్లకు నోటీసుల పంపిణీ, హియరింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం ప్రసాద్ పథకంలో భాగంగా నిర్మించిన భవనాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ అన్నప్రసాద కేంద్రంలో నిర్వహణపై ఆరా తీశారు. భక్తులకు భోజనాన్ని రుచికరంగా వండి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అలంపూర్ ఆలయాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సౌండ్ అండ్ లైట్ ప్రదర్శనను కేంద్రమంత్రి ప్రారంభించనున్న నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లపై కలెక్టర్ క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ పర్యటనలో పర్యాటక శాఖ అధికారులు పర్వేదీ, వినోద్ కుమార్, విక్రమ్, అలంపూర్ తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ రాజేష్, ఆలయ అధికారులు, తదితరులున్నారు.


## నవజాత శిశు, మాతృ మరణాల అదుపే లక్ష్యం

**- పీడియాట్రిక్ వైద్య నిపుణులు**



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( విజన్ ఆంధ్ర ) : నవజాత శిశువులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు శిశు మరియు మాతృ మరణాల రేటును తగ్గించడమే ధ్యేయంగా వరంగల్‌లో 'సెంట్రల్ జోన్ పీడియాట్రిక్స్ కాన్ఫరెన్స్' ప్రారంభమైంది. కాన్ఫరెన్స్ వర్క్‌షాప్ చైర్మన్ డాక్టర్ బలరామ్ ఆధ్వర్యంలో 6 కీలక అంశాలపై యంగ్ డాక్టర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఏ పి ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సభ్యులు డాక్టర్ బి . సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ కే . రాజశేఖర్ రావు, డాక్టర్ కే . వెంకటేశ్వర్ రావు, డాక్టర్ ఎం . శేషు మాధవ్, పి ఏ టి యస్ ప్రతినిధులు డాక్టర్ గుడురు విజయ్ కుమార్, డాక్టర్ ఎా. కృష్ణ మూర్తి, డాక్టర్ సుంకోజ్ భాస్కర్, డాక్టర్ ఎన్ ఏలు. శ్రీధర్, డాక్టర్ శ్రీకృష్ణ ఆర్ యస్ వి , మరియు వరంగల్ పీడియాట్రిక్ సొసైటీ నాయకులు డాక్టర్ జి . రమేష్, డాక్టర్ పి . అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. అత్యవసర వెంటిలేషన్, పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రాసౌండ్ (పోకస్ ), పోషకాహార లోపాల నివారణ, అలర్జీలతో పాటు చిన్నారులపై జరిగే హింస నివారణ (యాప్ ప్రెసిడెన్షియల్ యాక్షన్ ప్లాన్ 2026) అంశాలపై స్పష్టత ఇస్తున్నట్లు తెలిపారు. 2030 జాతీయ లక్ష్యాల ( ఎస్ డి జి ) ప్రకారం శిశు, మాతృ మరణాలను గణనీయంగా తగ్గించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని వైద్య నిపుణులు స్పష్టం చేశారు.

## రెండు పడకల ఇండ్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 28 ఆగస్టు (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండుపడక గదులు నిర్మాణ ప్రక్రియ గూర్చి గృహనిర్మాణ మరియు ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఆయా మండలాల వారిగా నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలను సమీక్షిస్తూ, నిర్మాణంలో ఉన్న ఇండ్లను కాంట్రాక్టర్ తో చర్చించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్అధికారులనుఆదేశించారు. అలాగే కాంట్రాక్టర్ పే-మెంట్ సైతం సకాలంలో అందించాలని తెలిపారు. నిర్మాణం పూర్తైన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అసలైన లబ్ధిదారులకు అందించి ఆ ఇండ్లను ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో రెండు పడక గదులను లబ్ధిదారులకు అందించిన ఇండ్లకు ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాలు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులనుఆదేశించారు. రెండు పడక గదులు గృహాలు పూర్తి చేసేందుకు గృహ నిర్మాణ శాఖ, ఆయా ఇంజనీరింగ్ శాఖల అధికారులతోసమన్వయంతోపనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి భగవంత్రావు,పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, అర్ అండ్ బి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



అలంపూర్ ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు డాక్టర్లు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం ఆలంపూర్ చౌరస్తాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పని చేస్తున్నప్పటికీ అనుకున్న స్థాయిలో రోగులు రాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడ సరైన వైద్య సేవలు అందించకుండా కర్నూల్ కు, ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులను హెచ్చరించారు. ఆసుపత్రిలోని పలువురు రోగులను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వారికి అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఇన్ పేషెంట్లను ప్రతి రోజు వారి ఆరోగ్య పరిస్థితిని అనుసరించి తరచూ పరీక్షిస్తూ ఉండాలని, ఆహారాన్ని మెనూ ప్రకారం అందజేయాలన్నారు. ల్యాబ్ ను తనిఖీ చేసి ప్రతిరోజు వివిధ రకాల పరీక్షలను పక్కాగా చేస్తూ రోగులకు రిపోర్టును సకాలంలో అందజేయాలని ఆదేశించారు. గైనిక్, యూఎస్ జీ, ఫార్మసీ, ఈసీజీ, తదితర విభాగాలను సందర్శించి అక్కడి సిబ్బంది పనితీరును గమనించారు. హాజరు రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు. కొంతమంది సిబ్బంది ఎక్కువగా సెలవులు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సరైన పనితీరు కనబరచకుంటే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్ద ఎత్తున పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నందున ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లోని పొదలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. బయో మెడికల్ వేస్టేజీ నిర్వహణకు ఏజెన్సీని నియమించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రహరీ కొంత భాగం కూలిపోవడాన్ని గమనించిన కలెక్టర్ మరమ్మత్తులు చేయిస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఆసుపత్రి పర్యవేక్షకులు సయ్యద్ పాషా, ఉండవెల్లి మండల తహసిల్దారు ధరణి షా, తదితరులున్నారు.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు రాఖీలు కట్టిన బాల సదనం పిల్లలు



గద్వాల ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు బాల సదనం పిల్లలు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు రాఖిలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,చిన్నారులు చూపించిన ప్రేమ, ఆప్యాయత నాకు ఎంతో ఆనందం కలిగించింది.వారితో కలిసి ఈ పండుగను జరుపుకోవడం నాకు సంతోషంగా ఉందని అన్నారు. అలాగే, బాల సదనం పిల్లల చదువు, ఆరోగ్యం కొరకు ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుంది, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపిఓ నర్సింహులు,సూపరిడెంట్ వెంటేశ్వరి,పి.ఓ.ఐ.సి ఇంచార్జ్ సురేష్,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు .

## విద్యుత్ సంస్కరణల పేరిట దోపిడీకి కేంద్రం కుట్ర

**- విద్యుత్ అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి**

**- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**- ఘనంగా విద్యుత్ పోరాట అమరుల సంస్మరణ దినం**



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ( విజన్ ఆంధ్ర ) : విద్యుత్ సంస్కరణల పేరిట కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమాన్ని హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2023లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరిట కొత్త చట్టం తీసుకువచ్చిందని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతులను దోపిడీ చేయాలని సూస్తున్నదని అన్నారు. విద్యుత్ ను ప్రైవేటు పరం చేసి రైతాంగంతో పాటు అన్ని వర్గాల ప్రజలపై పెనుభారం మోపేలా చూస్తున్నారని అన్నారు. విద్యుత్ ను కూడా ఆదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకే రాష్ట్ర జాబితాలో ఉన్న విద్యుత్ పై కేంద్రం పెత్తనం చెలాయిస్తున్నదని అన్నారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, పోలీసు నిర్బంధాన్ని ధిక్కరించి ప్రజల హక్కుల కోసం అమరులైన యోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతితో పాటు జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, కండె నర్సయ్య, ఆలకుంట్ల యాకయ్య,చిలుకల బాబు, వెంకటేష్, ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 29న 'బైఠక్' ప్రత్యక్ష సంగీత విభావరి

హైదరాబాద్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : సంప్రదాయ షాపింగ్‌కు భిన్నంగా సందర్శకులకు సాంస్కృతిక, సంగీత, వినోద అనుభవాలను అందించే లక్ష్యంతో ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంగీతం, ప్రాంతీయ సంస్కృతి, వినోదం, సామాజిక అనుబంధానికి ప్రాధాన్యమిస్తూ ఆగస్టు నెలలో పలు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆగస్టు 29న 'బైఠక్–ప్రత్యక్ష సంగీత విభావరి'ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆత్మీయ వాతావరణంలో జరిగే ఈ సంగీత సాయంత్రం ద్వారా సందర్శకులు రోజువారీ హడావుడి నుంచి కొంత విరామం తీసుకుని మధురమైన సంగీతాన్ని ఆస్వాదించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. సంప్రదాయ బైఠక్ సమావేశాల తరహాలో కళాకారులు, ప్రేక్షకుల మధ్య సన్నిహిత అనుబంధాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. సంగీతానికి ప్రధాన ప్రాధాన్యమిస్తూ ప్రేక్షకులకు ప్రత్యేకమైన అనుభూతిని అందించనున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ కేవలం షాపింగ్, ఆహారానికి మాత్రమే పరిమితమైన ప్రదేశంగా కాకుండా సంస్కృతి, సంగీతం, వినోదం, సామాజిక అనుబంధానికి వేదికగా నిలుస్తోందని తెలిపారు. సందర్శకులకు ఆహ్లాదకరమైన, గుర్తుండిపోయే అనుభవాలను అందించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.

## రెండు పడకల ఇండ్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 28 ఆగస్టు (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండుపడక గదులు నిర్మాణ ప్రక్రియ గూర్చి గృహనిర్మాణ మరియు ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆయా మండలాల వారిగా నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలను సమీక్షిస్తూ, నిర్మాణంలో ఉన్న ఇండ్లను కాంట్రాక్టర్ తో చర్చించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులనుఆదేశించారు. అలాగే కాంట్రాక్టర్ పే-మెంట్ సైతం సకాలంలో అందించాలని తెలిపారు. నిర్మాణం పూర్తైన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అసలైన లబ్ధిదారులకు అందించి ఆ ఇండ్లను ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో రెండు పడక గదులను లబ్ధిదారులకు అందించిన ఇండ్లకు ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, సిసి రోడ్లు, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణాలు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులనుఆదేశించారు. రెండు పడక గదులు గృహాలు పూర్తి చేసేందుకు గృహ నిర్మాణ శాఖ, ఆయా ఇంజనీరింగ్ శాఖల అధికారులతోసమన్వయంతోపనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి భగవంత్రావు,పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, ఈడబ్ల్యూఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి, అర్ అండ్ బి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్‌నగర్ అభివృద్ధి పనులకు వేగవంతం

**- ఉప్పల్ సర్కిల్‌లో మున్సిపల్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన**



మేడ్చల్ జిల్లా,ఆగస్టు 28(విజన్ ఆంధ్ర ప్రతినిధి): మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ సర్కిల్ పరిధిలోని దేవేందర్‌నగర్‌లో పౌర,మౌలిక వసతుల పనులను మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఐఏఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు మార్జిన్ల నిర్వహణ, నాలా పూడికతీత, ఫెన్సింగ్, సీ అండ్ డీ వ్యర్థాల తొలగింపు, మొక్కల పెంపకం, రోడ్లపై గుంతల పూడ్చివేత తదితర పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.దేవేందర్‌నగర్‌లో రోడ్డు మార్జిన్లలో ఖాళీగా ఉన్న ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలని కమిషనర్ సూచించారు. ఇప్పటికే నాటిన మొక్కలను సంరక్షించాలని, రోడ్డు మార్జిన్లను పరిశుభ్రంగా, సమతలంగా ఉంచాలని ఆదేశించారు. వ్యర్థాలు, అనవసర వస్తువులు, ఇతర అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి అంబర్‌పేట ఎస్టీపీ వరకు దేవేందర్‌నగర్ నాలా వెంట జరుగుతున్న పూడికతీత, ఫెన్సింగ్ పనులను కమిషనర్ పరిశీలించారు. నాలా వెంట పెరిగిన తీగలు, కలుపు మొక్కలను తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నాలా పరిసరాల్లో పేరుకుపోయిన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాలను రోడ్లు, రోడ్డు మార్జిన్లు, నాలాల్లో వేయకుండా అధీకృత సీ అండ్ డీ వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలకు తరలించాలని సూచించారు. అక్రమంగా వ్యర్థాలు వేస్తున్న వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.దేవేందర్‌నగర్‌లోని రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన, సాఫీ రాకపోకలు అందేలా అన్ని గుంతల పూడ్చివేత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ దేవేందర్‌నగర్ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాఖీ కట్టిన ప్రతి అక్కా - చెల్లెమ్మకు జీవితాంతం అండగా ఉంటా

- డాక్టర్ పిడమర్తి రవి





సత్తుపల్లి ఆగస్టు 28 విజన్ ఆంధ్ర ప్రతినిధి రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని కల్లూరు జఎ బంజర్, తల్లాడ పెనుబల్లి మండలాలలో పలువురు అక్కా--చెల్లెమ్మలు తనకు రాఖీ కట్టి తమ ఆప్యాయతను,అనుబంధాన్ని చాటుకున్నారని లిసత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవిలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాఖీ అనేది కేవలం ఒక దారం కాదు.. ఆత్మీయత, నమ్మకం, బాధ్యతకు ప్రతీక అని అన్నారు. తనకు రాఖీ కట్టిన ప్రతి మహిళను తన సొంత అక్కా--చెల్లెమ్మలుగా భావిస్తూ, వారి గౌరవం, భద్రత, హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలతో ముందుకు సాగాలని, అందుకు ఉదాహరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళా శక్తి ద్వారా మహిళల అభివృద్ధిపై అనేక సంక్షేమ పథకాలు మరియు భద్రత పైన ప్రత్యేక దృష్టి పెట్టారని ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో మహిళలకు మునుపేన్నడు లేని విధంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పిడమర్తి రవి అన్నారు. మహిళలపై వివక్ష, హింస, అన్యాయం పూర్తిగా నిర్మూలించారని అన్నారు. మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా తనపై ప్రేమాభిమానాలతో రాఖీ కట్టిన ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు హృదయపూర్వక కృతజ్ఞతలు, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. "మీరు కట్టిన ఈ రాఖీ నాకు ఒక పవిత్రమైన బాధ్యత. మీ గౌరవం, మీ హక్కులు, మీ భద్రత కోసం ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను" అని పిడమర్తి రవి అన్నారు.

## షాపుల కూల్చివేతలో మున్సిపాలిటీ హస్తం లేదు

- నేషనల్ హైవే అథారిటీ యే కూల్చేస్తుంది
- బిఆర్ఎస్ డ్రామాలకు చెక్ పెట్టిన చైర్ పర్సన్ రత్నమాల
- 10 ఏళ్లు మున్సిపాలిటీని అడ్డంగా దోచుకున్న బీఆర్ఎస్
- ఇప్పుడు పేదల పేరుతో నీచ రాజకీయం!
- పేదల కన్నీళ్లతో చిల్లర పబ్లిసిటీయా?
- రత్నమాల సూటి ప్రశ్న
- నేషనల్ హైవే అథారిటీ తో పోరాడి ప్రత్యామ్నాయం తెస్తా!



బాధితులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్పర్సన్...



కూల్చివేసిన వ్యాపారుల సముదాయాలను పరిశీలిస్తున్న చైర్మన్....

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 28: కల్వకుర్తి రాజకీయాల్లో సంచలనం! నాగర్ కర్నూల్ చౌరస్తాలో వీధి వ్యాపారుల షాపుల తొలగింపుపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల సవాల్ విసిరి బద్దలు కొట్టారు. శుక్రవారం వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తో కలిసి స్వయంగా చౌరస్తాకు వెళ్లి వ్యాపారులను పరామర్శించిన ఆమె – "ఈ కూల్చివేత మున్సిపాలిటీ చేస్తున్నది కాదు! జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులే ఆక్రమణల తొలగింపునకు నోటీసులు ఇచ్చారు. దీనికి మాకు ఏ సంబంధం లేదు" అని కుండబద్దలు కొట్టారు.

**బీఆర్ఎస్ పై డైరెక్ట్ ఎటాక్:**

"10 ఏళ్లు కల్వకుర్తి మున్సిపాలిటీలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకున్న బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు పేదల మీద ప్రేమ పుట్టుకొచ్చిందా? వాస్తవాలు తెలుసుకోకుండా మున్సిపాలిటీపై బురదజల్లి పేద వ్యాపారుల కన్నీళ్లతో రాజకీయం చేయడం సిగ్గుచేటు" అంటూ ఆమె నిప్పులు చెరిగారు.

**పేదలకు రత్నమాల భరోసా:**

"నేను ఎప్పుడూ పేదల పక్షమే. ఒక్క వీధి వ్యాపారికి కూడా అన్యాయం జరగనివ్వను. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో నేనే స్వయంగా మాట్లాడి వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపించి, న్యాయం జరిగేలా చేస్తా. వ్యాపారులు ఎవరూ భయపడొద్దు, మీకు అండగా మున్సిపాలిటీ పాలకవర్గం, నేను ఉన్నాం" అని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ ఏజాస్, కొల్లోజు రాజేష్ కుమార్, నాజియా మక్బూల్, చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, రమాకాంత్ రెడ్డి, గణేష్ యాదవ్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాహియఖాన్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో రాజుకున్న "ఎల్లో" చిచ్చు

- పదవులన్నీ ఫిరాయింపుదారులకేనా?
- ఒరిజినల్ నేతల భగ్గుమంటున్న ఆగ్రహం!




ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 28: తెలంగాణ కాంగ్రెస్ లో ఇన్నాళ్లుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న అంతర్గత పోరు ఇప్పుడు ఒక్కసారిగా భగ్గుమంది. ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ ఎల్లో కాంగ్రెస్ అనే ఒకే ఒక్క అంశం ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే పెను సవాల్ గా మారింది. పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోసిన కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, టీడీపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఫిరాయింపు నేతలదే రాజ్యం నడుస్తోందని మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకు, ఎమ్మెల్యేల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు అందరూ గగ్గోలు పెడుతున్నారు. ఈ చిచ్చుకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తొలి నిప్పు పెట్టారు. ఫిరాయింపు నేతల బిల్లులు మాత్రం క్షణాల్లో విడుదల అవుతున్నాయని, తమ లాంటి ఒరిజినల్ నేతల బిల్లులు మాత్రం ఎందుకు పెండింగ్ లో ఉంటున్నాయని ఆయన బహిరంగంగా ప్రభుత్వాన్ని




నిలదీయడంతో కాంగ్రెస్ లో కలకలం మొదలైంది. అదే బాటలో వనపర్తి సీనియర్ నేత చిన్నారెడ్డి కూడా బీఆర్ఎస్ నుంచి వచ్చిన మేఘారెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తనపై, తన అనుచరులపై మేఘారెడ్డి పెత్తనం చెలాయిస్తున్నాడని, ఏకంగా తమను పార్టీ ఆఫీసులోకి కూడా రానివ్వడం లేదని, తన మనుషులను మాత్రమే ఆఫీసులోకి అనుమతిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మంత్రుల పనితీరుపై కూడా సొంత పార్టీ ఎమ్మెల్యేలే విమర్శలు గుప్పిస్తున్నారు. 2023 ఎన్నికల తర్వాత ఇప్పటివరకు ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ తమ నియోజకవర్గం వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఒక ఎమ్మెల్యే వాపోతుండగా, రేవంత్ రెడ్డి వేగాన్ని ఆయన సొంత మంత్రులు కూడా అందుకోలేకపోతున్నారని, వాళ్లు బయటికి చెప్పలేక లోలోపల కుమిలిపోతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అసలు సమస్య అంతా పదవుల పంపకంలోనే ఉందని క్షేత్రస్థాయి శ్రేణులు చెబుతున్నాయి. నామినేటెడ్ పదవులు, కమిటీ ఇన్‌చార్జ్ లు అన్నీ ఎల్లో కాంగ్రెస్ అనుచరులకే దక్కుతున్నాయని, ఒరిజినల్ కార్యకర్తలకు మొండిచెయ్యి చూపిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. మూడేళ్ల పాలన అయిపోయిందని, ఎన్నికల హడావిడి పోతే మిగిలేది ఒక్క ఏడాదేనని, ఇప్పుడు పదవులు ఇస్తామంటే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. పదవులు, పవర్ అంతా మీరే ఎంజాయ్ చేసి, ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడ్డాక చాకిరీకి మేము గుర్తుకు వచ్చామా అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి చేయిదాటిపోతుండటంతో ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ బుజ్జగింపులకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఈ ఒరిజినల్ వర్సెస్ ఎల్లో కాంగ్రెస్ చిచ్చు ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి ఇదే ప్రధాన కారణం అవుతుందని, ఈ విషయాలన్నీ పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను సంప్రదించినప్పుడు బయటపడ్డాయని విశ్వసనీయ సమాచారం.

# డిండి ప్రాజెక్టుపై సెక్రటేరియట్ లో హైలెవల్ భేటీ

**మంత్రులు ఉత్తమ్, జూపల్లి అధ్యక్షతన ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రజాప్రతినిధులతో అత్యవసర సమీక్ష**

ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 28: డిండి ఎత్తిపోతల పథకం (Dindi Lift Irrigation Scheme) పై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో అత్యవసర సమీక్షా సమావేశం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించబడింది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిండి ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాలకు సాగునీటి సరఫరా, భూసేకరణతో పాటు దేవరకొండ, నల్గొండ ప్రాంతాలకు నీటి పంపిణీకి సంబంధించిన అంశాలపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. ప్రజలకు న్యాయం జరిగేలా సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని చారగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామ రైతుల భూములు కోల్పోయే పరిస్థితి, ఎర్రవల్లి గ్రామపంచాయతీ, తాండ మొత్తం ప్రాజెక్టు కారణంగా తీవ్రంగా ప్రభావితమై, భూములు, నివాస ప్రాంతాలను కోల్పోయే పరిస్థితి నెలకొన్న అంశాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రుల దృష్టికి అత్యవసరంగా తీసుకువెళ్లారు. నల్గొండ ప్రాంతానికి సాగునీరు



అందించే క్రమంలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన గోకారం, ఎర్రవల్లి గ్రామపంచాయతీల ప్రజలు తమ విలువైన వ్యవసాయ భూములతో పాటు గ్రామాలు, నివాసాలను కూడా కోల్పోయే పరిస్థితి తలెత్తడం సమంజసం కాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రాజెక్టు తప్పని పరిస్థితి అయినచో ప్రజల జీవనోపాధి, వ్యవసాయ భూములు, గ్రామాల ఉనికిని పరిరక్షించేందుకు, ప్రస్తుత సాధ్యమైన ప్రత్యామ్నాయ మార్గం ప్రాజెక్టు రూపకల్పన, ఎత్తు మరియు సామర్థ్యానికి సంబంధించి అవసరమైన సాంకేతిక మార్పులను పరిశీలించడం ద్వారా సాధ్యమైనంత వరకు భూసేకరణను తగ్గించి, రైతులు,గ్రామ ప్రజలు తమ భూములు, నివాసాలను కోల్పోకుండా ప్రత్యామ్నాయ పరిష్కారాలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాలకు, స్థానిక ప్రజల జీవనోపాధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, సంబంధిత అధికారులు సాంకేతికంగా అన్ని సాధ్యాసాధ్యాలను పరిశీలించి, భూసేకరణ వల్ల కలిగే నష్టాన్ని పూర్తిస్థాయిలో నివారించేందుకు లేదా సాధ్యమైనంత మేర తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల 60 సంవత్సరాల నిరీక్షణకు రేవంత్ సర్కార్ తెర..

- 3000 ఎకరాల సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వనున్న ప్రభుత్వం..
- పట్టాలు పొందనున్న రైతులు కుటుంబాలతో సహా హాజరు కావాలి..
- ఎమ్మెల్యే మందుల సామేల్..





నూతనకల్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర) : గత 60 సంవత్సరాల క్రితం ఎర్ర పహాడ్ దొరల దగ్గర నుండి కొనుగోలు చేసిన సీలింగ్ భూములు పట్టాలు కాక రైతులు అనేక సమస్యలను ఎదుర్కొని ఇబ్బందులు పడ్డారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా రైతులకు సీలింగ్ భూముల విషయంలో ఎలాంటి సహాయం చేయకపోగా అసలు పట్టించుకోలేదని,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల కష్టాలు తీర్చడానికి కృషి చేస్తుందని,ఆ దిశగానే నూతనకల్ ఉమ్మడి మండలం(నూతనకల్, మద్దిరాల) గ్రామాలలోని రైతులకు 2500 మంది రైతు కుటుంబాలకు 3000 ఎకరాల భూమికి పట్టా పాస్ బుక్కులు శనివారం పంపిణీ చేయనున్నట్లు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని మర్రి సత్యనారాయణ రెడ్డి మిని స్టేడియంలో నేడు సీలింగ్ భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసే సభా కార్యక్రమానికి జరుగుతున్న ఏర్పాట్లను,స్థల పరిశీలన చేసిన అనంతరం వారు మాట్లాడుతూ దేశ్ ముఖ్ ల నుంచి కొనుగోలు చేసి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూముల 60 సంవత్సరాల నిరీక్షణకు తెలపడిందని పేర్కొన్నారు. అట్టి భూములపై నాటి నుండి ఎన్ని ఉద్యమాలు చేసిన ఎన్ని పోరాటాలు చేసిన చట్టబద్ధత కాలేదని అన్నారు.పెండింగ్లో ఉన్న భూముల సమస్య పరిష్కారం కోసం అసెంబ్లీలో తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ప్రత్యేక చొరవతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగినేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పగించడంతో భూముల సమస్య పరిష్కారమైందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలు, రైతాంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అట్టి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి రైతులు,నాయకులు,పట్టాలు పొందనున్న రైతుల కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,అదనపు కలెక్టర్ రెవిన్యూ హరి సింగ్, తహసిల్దార్ శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి,నూతనకల్, మద్దిరాల మండలాల అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, పచ్చిపాల వెంకన్న,పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,తుంగతుర్తి, నాగారం,అర్వపల్లి, తిరుమలగిరి,అడ్డగూడూరు, మోత్కూరు,శాలిగౌరారం మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు,వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అభిమానంతో రాఖీ కట్టిన మహిళలు





అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీక: కూన శ్రీశైలం గౌడ్ షాపూర్‌నగర్, ఆగస్టు 28 (విజన్ ఆంధ్ర): రాఖీ పౌర్ణమి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్లకు నియోజకవర్గానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో షాపూర్‌నగర్‌లోని వారి నివాసానికి చేరుకుని రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు చూపిన అభిమానం, ఆప్యాయత తనకు ఎంతో ప్రత్యేకమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. అన్నాచెల్లెళ్ల ప్రేమ, నమ్మకం, బాధ్యతలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు ప్రతి ఒక్కరూ గౌరవం, మర్యాద ఇవ్వాలని, అన్ని రంగాల్లో మహిళల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, లావణ్య, శ్యామల, సంగీత, అనితతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.